


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 130 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 20-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం, జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

**జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడి మృతిపై మంత్రి గొట్టిపాటి ఆగ్రహం**

వైసీపీ నేతల నిర్లక్ష్యం వల్లే సింగయ్య మరణించారని ఆరోపణ

"వై నాట్ 175" వ్యాఖ్యలతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శ

జగన్ పరామర్శలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని గొట్టిపాటి వ్యాఖ్య

జగన్ మోసపు మాటలను ప్రజలు నమ్మరని మంత్రి స్పష్టీకరణ



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలిపై రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. జగన్ స్వార్థ రాజకీయాల కారణంగా అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు పర్యటనలో జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మరణించడం, మిగతా 2లో

## రాష్ట్రంలో నాలుగు అత్యాధునిక గోశాలలు



వేములవాడలో 100 ఎకరాల్లో గోశాల నిర్మాణం

గోసంరక్షణపై అధ్యయనానికి త్రిసభ్య కమిటీ

ఐఏఎస్‌లు సవ్యసాచిఘోష్, శైలజా రామయ్యర్, రఘునందన్‌రావుతో ఏర్పాటు

గోసంరక్షణపై సమీక్షలో సీఎం రేవంత్ నిర్ణయాలు

హైదరాబాద్: రాష్ట్రంలో గోసంరక్షణకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని, ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేసేందుకు మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం

**తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారు**

కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు... రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల

ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య

ఇంతటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడతారా అని ప్రశ్న



విశాఖ: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు.విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు."ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు మిగతా 2లో

## థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా రేవంత్ రెడ్డికి లేకపాయె



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ఫార్ములా ఈ రేసింగ్ కేసుపై ఆర్ఎస్పీ మరోసారి స్పందించారు.
- ఈ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడాన్ని మరోసారి తప్పుబట్టారు.

## ఎంత డిమాండ్ ఉన్నా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం

**ఐదేళ్లలో రైతుల కోసం రూ. 3 లక్షల 50 వేల కోట్లు**

**కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాయం**

**గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి భారీ అవినీతికి పాల్పడింది**

**రాష్ట్ర సొమ్మును ప్రాజెక్టు పేరుతో దోపిడీ చేశారు**

**"కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెల్లోనే రూ. 21 వేల కోట్లు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

రాష్ట్రంలోని 1.49 కోట్ల ఎకరాలకు రైతుభరోసా నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో వేసిన చరిత్ర ఈ దేశంలోని మిగతా ఏ రాష్ట్రంలో జరగలేదని కేవలం తెలంగాణ ప్రభుత్వంలోనే జరుగుతోందన్నారు

భూపాలపల్లి జిల్లాలో మరో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు.


రైతు భరోసా నిధులను ఇందాకే రైతుల ఖాతాల్లో జమ చేశామని ఏడాది కాలంలో రైతుల కోసం రూ. 70 వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిందన్నారు.

ఐదేళ్లలో రూ. 3 లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చుచేయబోతున్నామన్నారు.


భూపాలపల్లి జిల్లాలో పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పర్యటించిన భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెల్లోనే రూ. 21 వేల కోట్లు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్రంలోని 1.49 కోట్ల ఎకరాలకు రైతుభరోసా నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో




## మోడీ పాలనలో దేశం రెండింతలు అభివృద్ధి



- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో అనేక తప్పులు ఉన్నాయని, 51 శాతం ఉన్న బీసీ జనాభాను తగ్గినట్లు, మైనారిటీలను బీసీలుగా చూపించడం కుట్రేనని ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా విమర్శించారు.
- ఈ కులగణన సరైనది కాదని అసెంబ్లీలో కూడా నిలదీశామని, మోడీ 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని రంగాల్లో రెండింతలు అభివృద్ధి కనిపిస్తోందన్నారు. మిగతా 2లో

## పౌరులు.. టెహ్రాన్‌ను వెంటనే వీడండి



ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు.

ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. టెహ్రాన్‌లో ఉన్న పౌరులు వెంటనే వెళ్లిపోవాలని సూచించారు. మిగతా 2లో

## యుద్ధం మొదలైంది.. వారి అంతం చూస్తం

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ జూన్ 14న ఒక ప్రకటనలో ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రారంభించిందని తెలిపారు.



ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ జూన్ 14న ఒక ప్రకటనలో ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రారంభించిందని తెలిపారు. అలాగే "హిట్ అండ్ రన్" దాడులను మిగతా 2లో

## శుభాంశు రోదసియాత్ర మళ్లీ వాయిదా

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్ర 'ఆక్సియం-4 మిషన్' మరోసారి వాయిదా పడింది.

న్యూఢిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మిగతా 2లో



## జనం గుండె 'జగన్.. జగన్.. జగన్' అంటూ ధ్వనిస్తోంది



- వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల చేరుకున్నారు.
- రెంటపాళ్లలో కూటమి నేతలు, పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. మిగతా 2లో

## అక్టోబరు 2 నుంచి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

**హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశించారు.**

మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ) స్పష్టం చేశారు.

పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అమరావతి: రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ఠ పరిచేలా రెండు నెలల్లో సర్క్యులర్ మిగతా 2లో




## జగన్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు



- కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని దళితుడికి తీవ్ర గాయాలై చనిపోతే పట్టించుకోని జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? అని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.
- జగన్ పరామర్శకు వెళ్లినట్టు లేదు.. ప్రజలపై దండయాత్రకు వెళ్లినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.

# పౌరులు.. టెహ్రాన్‌ను వెంటనే వీడండి

కెనడా వేదికగా జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్ పాల్గొన్నారు. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందాన్ని అంగీకరించి ఉండాల్సిందని నొక్కి చెప్పారు. మరింత సమయం ఆలస్యం కాకముందే ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించారు. ఇప్పటికే రెండో అవకాశం ఇచ్చినట్లు గుర్తు చేశారు. తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా పోస్టు పెట్టారు.''నేను చెప్పిన అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాల్సింది. ఇప్పుడు ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంత సిగ్గుమాలిన చర్య. ఇంకాస్త సులువుగా చెప్పాలంటే.. ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేయలేదు. ఇప్పటికే పదే పదే చెప్పా. అందరూ టెహ్రాన్‌ను ఖాళీ చేయాలి" అని పోస్టు చేశారు. ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో యుద్ధం మరింత ఉద్రిక్తంగా మారే ప్రమాదం లేకపోలేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# యుద్ధం మొదలైంది.. వారి అంతం చూస్తం

ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని, తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ ప్రకటన ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన సైనిక ఘర్షణల సందర్భంలో వచ్చింది, ఇందులో ఇజ్రాయెల్-ఇరాన్ యొక్క అణు, సైనిక స్థావరాలపై దాడులు చేసింది. దీంతో పశ్చిమ ఆసియా దేశాల్లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. ఇరు దేశాల యుద్ధంపై మంగళవారం జీ7 దేశాలు చర్చించి ఇజ్రాయెల్ మద్దతు ఇచ్చాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఇరాన్ సుప్రీంకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. తన ట్వీట్ లో "సో కాల్డ్ సుప్రీం లీడర్ ఎక్కడ దాక్కున్నాడో మాకు తెలుసు.. అతడిని చంపడం పెద్ద కష్టమేమి కాదు.. కానీ ఇప్పుడు మేము అలా చేయము" ఇరాన్ ప్రజలకు అమెరికా సైనికులు హాని కలిగించలేదు. మేము ఇరాన్ ప్రవర్తనపై ఎంతో ఓపికతో వేచి చూస్తున్నాము. ఎలాంటి షరతులు లేకుండా వెంటనే లొంగిపోండి.. అంటూ ఖమేనీకి ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజా యుద్ధ వాతావరణం లోకి అమెరికా కూడా అడుగు పెట్టడం, ఏకంగా ట్రంప్ వార్నింగ్ ఇవ్వడంతో ఇరాన్ సుప్రీం ఖమేనీ ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ పెట్టారు. "యుద్ధం మొదలైంది.. యూదు టెర్రరిస్టులకు సరైన సమాధానం చెబుతాం. వారిపై ఎటువంటి దయ చూపబోం.. అంటూ ఖమేనీ సంచలన హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఏ క్షణం ఎమ్ అవుతుందోనన్న టెన్షన్ వాతావరణం కనిపిస్తుంది.

# శుభాంశు రోదసియాత్ర మళ్లీ వాయిదా

రోదసియాత్ర 'ఆక్సియం-4 మిషన్' మరోసారి వాయిదా పడింది. ఈ ప్రయోగం జూలై 19న జరగాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాలతో 'ఆక్సియం-4 మిషన్'ను జూన్ 22న నిర్వహించనున్నట్లు 'నాసా' పేర్కొంది. భారతదేశపు రెండవ వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి తీసుకెళ్లే ఆక్సియం-4 మిషన్ ప్రయోగం తరచూ వాయిదా పడుతూ వస్తోంది. దీనికి ముందు ఫాల్కన్ 9 రాకెట్ రిపేర్ కారణంగా వాయిదా అనివార్యమయ్యింది. ఈ విషయాన్ని స్పేస్ ఎక్స్ నాడు సోషల్ మీడియా ప్లాట్‌ఫారం ఎక్స్‌లో తెలియజేసింది. పోస్ట్ స్టాటిక్ ఫైర్ బూస్టర్ తనిఖీల సమయంలో గుర్తించిన ఎల్ఓ ఎక్స్ లీక్‌ను రిపేర్ చేసేందుకు స్పేస్‌ఎక్స్ బృందాలకు అదనపు సమయం అవసరం కానున్నదని తెలిపింది. మరమ్మతు పూర్తయిన తర్వాత తదుపరి ప్రయోగ తేదీని తెలియజేస్తామని స్పేస్‌ఎక్స్ పేర్కొంది. అంతకుముందు ప్రయోగ ప్రాంతంలో అనుకూలమైన వాతావరణం లేని కారణంగా వాయిదా పడిందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. భారతదేశ అంతరిక్ష లక్ష్యాల?కు ఒక మైలురాయిగా ఈ మిషన్ నిలవనుంది. యాక్సియమ్ స్పేస్, నాసా, స్పేస్‌ఎక్స్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)ల సహకారంలో ఈ ప్రయోగం జరుగుతోంది

# థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా రేవంత్ రెడ్డికి లేకపాయె

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసుపై ఆర్ఎస్పీ మరోసారి స్పందించారు. ఈ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడాన్ని మరోసారి తప్పుబట్టారు. పక్కన ఉన్న థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా తెలంగాణ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి లేకపాయె అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. థాయిలాండ్ దేశం 1.2 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టి ఫార్ములా-1 రేసు తమ దేశానికి తెచ్చుకుంటున్నారు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మీకన్నా 50 సంవత్సరాలు ముందర ఆలోచించారు అని ఇప్పుడైనా మీ చిన్న బుర్రలకు అర్థం ఐతదనుకుంటా. మీ దుష్ట పాలన ఎప్పుడు అంతమైతదా అని తెలంగాణ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# మోడీ పాలనలో దేశం రెండింతలు అభివృద్ధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో అనేక తప్పులు ఉన్నాయని, 51 శాతం ఉన్న బీసీ జనాభాను తగ్గినట్లు, మైనారిటీలను బీసీలుగా చూపించడం కుట్రేనని ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా విమర్శించారు. ఈ కులగణన సరైనది కాదని అసెంబ్లీలో కూడా నిలదీశామని, మోడీ 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని రంగాల్లో రెండింతలు అభివృద్ధి కనిపిస్తోందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం నిజామాబాద్ రైతుల 40 ఏళ్ల కల అయిన పసుపు బోర్డు స్థాపన చేసిందని, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, జాతీయ రహదారుల నిర్మాణం, బీబీనగర్ ఎయిమ్స్?, రామగుండం ఎరువుల పరిశ్రమ పున:ప్రారంభం వంటి అనేక ప్రాజెక్టులు చేపట్టిందన్నారు. వందలాది మంది ప్రాణత్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. నీళ్లు, నిధులు, నియామకాలు మనకే వస్తాయంటూ ఉద్యమం చేశాం. కానీ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలన అవినీతిమయం, అహంకారమయంగా కొనసాగింది. మార్పు పేరుతో వచ్చిన కాంగ్రెస్?కూడా వారి బాటలో కొనసాగుతుందని, ఆరు గ్యారంటీల అమలు చేయకుండా తప్పించుకుంటుందన్నారు. మహాలక్ష్మి స్కీమ్‌లో ఉచిత బస్సు ఒక్కటే అమలు చేస్తున్నారని, ఆ బస్సుల్లోనూ పెద్ద స్కాం జరుగుతోంది. వందల కోట్ల అప్పు కార్పొరేషన్‌పై పెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎలక్ట్రిక్ బస్సుల్ని తమదని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసినట్లే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అదే మోసం చేస్తోందన్నారు. గతంలో అసెంబ్లీలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌ను కమిషన్ల ప్రభుత్వం అని విమర్శించారు. లక్ష కోట్ల కాళేశ్వరం స్కాం అన్న మాటలు చెప్పారు. ఇప్పుడు అదేదారిలో నడుస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో నాలుగు అత్యాధునిక గోశాలలు

త్రిసభ్య కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు సవ్యసాచి ఘోష్, శైలజా రామయ్యర్, రఘునందన్‌రావుతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల్లో గోసంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను మరింత లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించారు. రేవంత్‌రెడ్డి మంగళవారం తన నివాసంలో గోసంరక్షణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యంతోపాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని గోసంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. భక్తులు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నా స్థలాభావం, ఇతర సమస్యలతో ఇబ్బందులు వస్తున్నాయని, కొన్నిసార్లు గోవులు మృత్యువాత పడుతున్నాయని చెప్పారు.

## జనం గుండె 'జగన్.. జగన్.. జగన్' అంటూ ధ్వనిస్తోంది

గుంటూరు: వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల చేరుకున్నారు. రెంటపాళ్లలో కూటమి నేతలు, పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం, నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అయితే, వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటన వేళ కూటమి ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకుల్ని సృష్టించింది. పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకుంది. భారీ కేడ్లు, చెక్ పోస్టులతో వైఎస్ జగన్ అభిమానుల్ని, వైఎస్సార్‌సీపీ శ్రేణుల్ని అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ వైఎస్ జగన్‌పై తమకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదని అభిమానులు, శ్రేణులు నిరూపించారు. తమ అభిమాన నాయకుడు రెంటపాళ్లకు వస్తున్నారనే సమాచారంతో సత్తెనపల్లితో పాటు ఇతర నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ అభిమానులు,పార్టీ శ్రేణులు రెంటపాళ్లవైపు కదిలారు. జనప్రభంజనంలా తరలివచ్చారు. వెల్లువలా వచ్చిన ప్రజలతో సత్తెనపల్లి నియోజకవర్గం జనసంద్రంలా మారింది. ప్రభుత్వం ఆంక్షలు సైతం వైఎస్ జగన్‌పై ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని అడ్డుకోలేకపోయాయి. ఈ క్రమంలో వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి ఆర్కే రోజా ఎక్స్ వేదికగా స్పందించారు.

# జగన్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు

అమరావతి: కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని దళితుడికి తీవ్ర గాయాలై చనిపోతే పట్టించుకోని జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? అని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. జగన్ పరామర్శకు వెళ్లినట్టు లేదు.. ప్రజలపై దండయాత్రకు వెళ్లినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఏడాది కిత్రం బెట్టింగ్‌ల పిచ్చితో చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శ ఏంటని నిలదీశారు.''రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా చేస్తున్నారు. జగన్ కుట్రపూరిత కార్యక్రమాలు చేపడుతున్నారు. పరామర్శల పేరుతో రాజకీయ యాత్రలు చేస్తున్నారు. జగన్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు. రాజకీయ నాయకుడికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా ఆయనకు లేదు. పరామర్శ యాత్ర.. యుద్ధ వాతావరణంలో వెళ్తున్నట్టు ఉంది. డీజే యాత్రలు, గజమాలలతో పరామర్శలు ఎక్కడా చూడలేదు. నాగమల్లేశ్వరరావు మృతికి కూటమి ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తున్నారు. బెట్టింగ్‌ల్లో అతను రూ.లక్షల్లో నష్టపోయినట్టు స్థానికులు చెబుతున్నారు. నాగమల్లేశ్వరరావు మృతికి జగనే కారణం" అని నిమ్మల రామానాయుడు ఆరోపించారు.

# ఎంత డిమాండ్ ఉన్నా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం

ప్రారంభించారని 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో వేసిన చరిత్ర ఈ దేశంలోని మిగతా ఏ రాష్ట్రంలో జరగలేదని కేవలం తెలంగాణ ప్రభుత్వంలోనే జరుగుతోందన్నారు. భూపాలపల్లి జిల్లాలో మరో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇవాళ వేయాల్సిన రైతు భరోసా నిధులను ఇందాకే రైతుల ఖాతాల్లో జమ చేశామని ఏడాది కాలంలో రైతుల కోసం రూ. 70 వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిందన్నారు. ఐదేళ్లలో రూ. 3 లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చుచేయబోతున్నామన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కిందా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 12 వేలు అందజేస్తోందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు గమనించాలన్నారు. ఇప్పటికే రేషన్ కార్డులున్న 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని మేము అధికారంలోకి వచ్చాక ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని గత ప్రభుత్వ నేతలు దుష్ప్రచారం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చాక ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామన్నారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడిందని నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదులు తెలిపారు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరు. ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయం అన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పర్యటించిన భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం"అని భట్టి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి భారీ అవినీతికి పాల్పడి రాష్ట్ర సొమ్మును ప్రాజెక్టు పేరుతో దోపిడీ చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జయశంకర్ జిల్లా కొత్తపల్లి ఘోరి మండలం చెన్నాపూర్ లో ముందుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ డా కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో రూ.8.70 కోట్ల విలువైన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు డిమాండ్ వచ్చినా రాష్ట్రంలో ఒక్క నిమిషం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకాల కోసం రాష్ట్ర ప్రజల పక్షాన ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.13,992 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసిన బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమని చెప్తుంటే జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కుంగిపోతున్న విషయాన్ని ఫోటోలతో బయటపెట్టింది జర్నలిస్టులేనని, కాళేశ్వరం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉందని ఎన్ డి ఎస్ ఏ నివేదిక ఇచ్చిందని, చూపెట్టిన డిజైన్ కు కట్టిన దానికి పొంతన లేదన్న విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ఎస్ .ఆర్ .ఎస్. పి. అంగుళమైనా కూలిందా , శ్రీపాద ఎల్లంపల్లి కి ఏమైనా ఇబ్బంది వచ్చిందా? నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయిని ఆయన వివరించారు. ఇంజనీర్ల పని వారిని చేనియకుండా బిఆర్ఎస్ నేతలు డిజైన్ చేయడం, పనుల్లో పూర్తిగా జోక్యం చేసుకోవడంతో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అని ఎన్నికల ముందు బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడింది.. బిఆర్ఎస్ నేతల పాలన కాలం 2023 మార్చి తో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్లు డిమాండ్ అధికంగా వచ్చింది ఐనా ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు సేవ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వామ్యాన్ని స్పష్టం చేశారు. ఈ విజయం సాధించిన లైన్మెన్ నుంచి సిఎండి వరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ పథకానికి ఇప్పటివరకు రూ. 16 వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని, రాష్ట్రంలో 50 వేల కుటుంబాలకు 200 యూనిట్ల, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రతి సంవత్సరం రూ. 13,992 కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీఈ రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వం అభివృద్ధిని ఆగనివ్వమని ఆయన ఖరాఖండిగా తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు, ఆదాయం లేకుండా ఇబ్బంది పడొద్దు అనేదే ప్రజా ప్రభుత్వం ఆలోచన అని,గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు ప్రతి రూపాయిని దోచుకున్నారు.

# అక్టోబరు 2 నుంచి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలిదశలో రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయటంతో పాటు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరంతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని సీఎం స్పష్టం చేశారు. 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారు. అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సర్క్యులర్ ఎకానమీ'పై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ) స్పష్టం చేశారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశించారు. మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల పొగాకును ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పామ్ ఆయిల్‌పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు. సచ్చిందాక సాకుతా అన్నాడట.. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు ఉందని కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా విమర్శించారు. "ఏస్తున్న రైతుభరోసా సరే. మరి ఎగ్గొట్టిన రైతుభరోసా సంగతి ఏంది..? ఎగ్గొట్టిన వడ్ల బోనస్ సంగతి ఏంది..? ఎగ్గొట్టిన తులం బంగారం, కళ్యాణలక్ష్మి పరిస్థితి ఏంటి..? ఎగ్గొట్టిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పరిస్థితి ఏంటి..? ఎగ్గొట్టిన రూ.2500 మహాలక్ష్మి పథకం పరిస్థితి ఏంటి..? ఆడబిడ్డలకు ఎలక్ట్రిక్ స్కూటీల పరిస్థితి ఏంటి..? ఆగిపోయిన రైతుబీమా పరిస్థితి ఏంటి..? ఆగిపోయిన రుణమాఫీ పరిస్థితి ఏంటి..?" అని కేటీఆర్ నిలదీశారు. శాసనసభ ఎన్నికల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, లోక్‌సభ ఎన్నికల కోసం దేవుళ్ల మీద ఒట్లేసి, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతుభరోసా పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు కుటిల యత్నాలను తెలంగాణ గమనిస్తుంది. మీ పదవుల గ్యారంటీ కోసం ఉన్న శ్రద్ధ.. తెలంగాణ ప్రజలకు మీరిచ్చిన గ్యారంటీ కార్డు అమలుపై లేకపాయే అని కేటీఆర్ ట్వీట్ చేశారు. మాజీ ఎంపీటీసీ కుంటయ్య కుటుంబానికి అన్ని రకాల అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భరోసానిచ్చారు. జిల్లాలోని తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కుంటయ్య సోమవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుని, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో కుంటయ్య పార్థివదేహానికి కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ఏసీబీ విచారణకు వెళ్తున్న తనకు ధైర్యం చెప్పి కుంటయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుంటయ్య ఇద్దరు పిల్లల చదువు, పెళ్లిళ్ల పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. పోలీసు స్టేషన్ లు సెటిల్మెంట్ లకు అడ్డుగా మారాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన విధంగా పోలీసులు నడుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటయ్య ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకుండా తిరిగి తనపైనే కేసు పెట్టడం అమానుషమని, కుంటయ్యకు జరిగిన అన్యాయం పై న్యాయపోరాటం చేస్తామన్నారు. సివిల్ మ్యాటర్ లలో పోలీసులు దూరటం మంచిది కాదని ప్రభుత్వానికి సూచన చేశారు. కుంటయ్య కుటుంబానికి జరిగిన అన్యాయం మరి ఏ కుటుంబానికి జరగకూడదని, కుంటయ్య కుటుంబాన్ని అన్ని విధాల కాపాడుకుంటామన్నారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతు భరోసా పేరుతో ప్రజలను కాంగ్రెస్ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు ఎకరానికి 6 వేల చొప్పున పంట పెట్టుబడి సాయం నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను గుర్తు చేశారు.

# కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం,

# జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

గతంలో ఒక కార్యకర్త ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలను ప్రస్తావిస్తూ బుధవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

లాల్‌పురం ఘటనపై ఆగ్రహం

పల్నాడు పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్‌పురం వద్ద జాతీయ రహదారిపై జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొనడంతో సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందడం పట్ల మంత్రి గొట్టిపాటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, వైసీపీ నేతల నిర్లక్ష్యం, అహంకారమే సింగయ్య మరణానికి కారణమని ఆరోపించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగయ్యను ఆసుపత్రికి తరలించకుండా రోడ్డు పక్కనే వదిలేశారని, కనీస మానవత్వం కూడా చూపలేదని మండిపడ్డారు. స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయిందని, వైసీపీ నేతలు సకాలంలో స్పందించి ఉంటే సింగయ్య ప్రాణాలతో ఉండేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతికి జగన్మోహన్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

ఓటు బ్యాంక్ రాజకీయాలపై విమర్శ

సత్తెనపల్లికి చెందిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు, ఆయన కుటుంబం అనాథలుగా మారడానికి కూడా జగన్మోహన్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలే కారణమని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. "ఎన్నికల ఫలితాలకు ముందు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని 'వై నాట్ 175' అంటూ జగన్ నమ్మబలకడం వల్లే వేలాది మంది అమాయక కార్యకర్తలు బెట్టింగ్‌లు కాసి ఆర్థికంగా చితికిపోయారు. అప్పుల బాధ, ఒత్తిడి తట్టుకోలేక నాగమల్లేశ్వరరావు లాంటి ఎందరో ఆత్మహత్యలకు పాల్పడ్డారు" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ఏడాది తర్వాత ఇప్పుడు పరామర్శల పేరుతో జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని గొట్టిపాటి దుయ్యబట్టారు. ఇవి కేవలం సానుభూతి కోసం చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలని ఆయన స్పష్టం చేశారు. "అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ దాటని జగన్‌కు ఇప్పుడు ప్రజలు, కార్యకర్తలు, పరామర్శలు గుర్తొచ్చాయా?" అని ఎద్దేవా చేశారు. కార్యకర్తలకు ఏనాడూ కనీస సాయం చేయని జగన్, కేవలం రాజకీయ అవసరాల కోసం వారిని పావులుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. గతంలోనూ ఇదే విధంగా పరామర్శలు, "ఒక్క ఛాన్స్ ఇవ్వండి" అంటూ ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని, ప్రజల్ని నిండా ముంచేశారని మంత్రి గుర్తు చేశారు. జగన్ మోసపు మాటలను మరోసారి నమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని గొట్టిపాటి తేల్చిచెప్పారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోవడానికే జగన్ ఇలాంటి డ్రామాలాడుతున్నారని, ఆయన చేస్తున్నవన్నీ మోసపూరిత పరామర్శలు, వాగ్దానాలేనని, జగన్ పార్టీనే ఒక మోసపూరిత పార్టీ అని మంత్రి తీవ్రంగా విమర్శించారు. ఇటీవల పదేపదే చాటుకున్న సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర చర్చే నడిచింది. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేశాయి.

# ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం

ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చెల్లెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు." అని షర్మిల అన్నారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, గోప్యతను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆమె హెచ్చరించారు. గతంలో వైవీ సుబ్బారెడ్డి సైతం ట్యాపింగ్ విషయాన్ని ధ్రువీకరించి, ఓ ఆడియోను తనకు వినిపించారని షర్మిల వెల్లడించారు. తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే కేసీఆర్, జగన్ కలిసి ఈ కుట్ర పన్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు తక్షణం విచారణను వేగవంతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం జగన్ తనను రాజకీయంగా అణచివేయాలని చూశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా తాను హాజరవుతానని స్పష్టం చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బీసీల గొంతుకగా పనిచేస్తుందన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 20-06-2025

# దేశ ప్రజల రక్షకుడు రాజ్యాంగ పరి రక్షకుడు రాహుల్ గాంధీ

## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ



**చిలకలూరిపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** భిన్నత్వంలో ఏకత్వం వంటి విశిష్ట సిద్ధాంతానికి పుట్టినిల్లు అయిన భారతదేశం ప్రేమ, అభిమానం, ఆప్యాయత, అనురాగం అనే నాలుగు స్తంభాల మీద నిర్మించ బడిన ఐక్యత చిహ్నమని భారత్ జోడో యాత్ర ద్వారా స్వయంగా తెలుసుకొని దేశాన్ని దేశ ప్రజలను దేశాన్ని నడిపించే దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని కాపాడాలని కంకణం ధరించిన నిజ రక్షకుడు రాహుల్ గాంధీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ అధ్యక్షతన ఈ రోజు ఉదయం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయం వద్ద రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన సందర్భంగా జేజేలు పలికారు. రాహుల్ గాంధీ ఈ దేశానికి దేవుడు ఇచ్చిన వరమని భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని కాపాడే నిజ రక్షకుడని వేనోళ్ళ కొనియాడారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును నాయకులు కార్యకర్తలు కలిసి కట్ చేసి ఒకరికొకరు ఆనందంతో తినిపించు కున్నారు. భారతదేశంలో లౌకికవాదాన్ని కాపాడగలిగిన ఏకైక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకొని రాజ్యాంగంపై అధికార పక్షం చేస్తున్న దాడులను విజయవంతంగా తిప్పి కొడుతున్నారని అన్నారు. కొన్ని వందల కోట్ల రూపాయల డబ్బు, వందల ఎకరాల భూములు అత్యంత విలువైన విశాలమైన భవనాలు స్వతంత్ర భారతదేశానికి దానంగా ఇచ్చిన గాంధీ నెహ్రూ కుటుంబ వారసుడైన రాహుల్ గాంధీ గారికి ఈరోజు సొంత నివాస గృహం కూడా లేదని అది వారి నిజాయితీకి దర్పణం వంటిదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల మీద వ్యతిరేకంగా రాహుల్ గాంధీ గళం విప్పిన ప్రతిసారి అవినీతి ఆరోపణలు గుర్తించి అక్రమ కేసులు ద్వారా ప్రభుత్వం భయపెట్టాలని చూస్తుందని భయమంటే తెలియని రాహుల్ గాంధీ అక్రమ కేసులను దూదిపించల వలె తరిమి కొడుతున్నారని అన్నారు రుణభారతాన్ని విముక్తి చేయడం ఒక్క రాహుల్ గాంధీకి మాత్రమే సాధ్యమని కొట్టుమిట్టాడుతున్న యువత భవిత తేజోవంతం చేయడం రాహుల్ గాంధీకి మాత్రమే సాధ్యమని వేనోళ్ల కొనియాడారు ఈ కార్యక్రమంలో రైస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నసురుద్దీన్ జిల్లా కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షుడు జనాలు జాస్టి నాగాంజనేయులు జిల్లా కాంగ్రెస్ నాయకులు సాగి మల్లికార్జున రావు, రెడ్డెం నర్సిరెడ్డి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాజ్ సిరాజ్ రాహుల్ సేన అధ్యక్షుడు షేక్ లాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యప్పాల అంజిరెడ్డి ఉప్పాల బాబు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు పెదలంక వెంకటేశ్వర్లు అల్లం సుబ్బారావు మంగళగిరి శ్రీనివాసరావు మద్దుల ప్రసాద్ షేక్ దాదాసాహెబ్ షేక్ మస్తాన్ వలి వల్లెపు ఆంజనేయులు ఎన్ గోపి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర జనాభాలో 25 శాతమైనా నిత్యం యోగా చేయాలన్నదే యోగాంధ్ర ప్రధాన లక్ష్యం : ప్రత్తిపాటి





## చంద్రబాబు యువకుడిలా ఉత్సాహంగా పనిచేయడానికి కారణం యోగానే

## యోగా దినచర్యలో భాగమైతే ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చు

**చిలకలూరిపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** 21న విశాఖపట్నం ఆర్ కే బీచ్ వద్ద కనీవినీ ఎరుగని విధంగా జరిగే యోగాంధ్ర వేడుకలు గిన్నిస్ రికార్డులకు ఎక్కడం ఖాయమని, రాష్ట్ర జనాభాలో 25 శాతమైనా నిత్యం యోగా చేసేలా చూడాలన్నదే యోగాంధ్ర నిర్వహణ ప్రధానోద్దేశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వైజాగ్ ఆర్ కే బీచ్ లో జరుగుతున్న యోగాంధ్ర నిర్వహణ ఏర్పాట్లు, ప్రధాన వేదిక నిర్మాణ పనుల్ని గురువారం ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశకత్వం... ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని ప్రత్తిపాటి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఆయన... అధికారులతో కలిసి ఆర్ కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు జరుగుతున్న పనుల్ని క్షుణ్ణంగా పరిశీలించినట్టు చెప్పారు. ప్రధాని మోదీ హాజరవుతున్నందున అధికారయంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని, యోగాంధ్ర వేడుకల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరికీ క్యూ ఆర్ కోడ్ కేటాయించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ అధికారుల సూచనలు పాటించాలన్నారు.

### మనసును... బుద్ధిని.. శరీరాన్ని నియంత్రించే అద్భుత సాదనం యోగా

నిత్యం యోగా చేస్తే ఒత్తిడి, ఆందోళన లేని ప్రశాంతమైన జీవితం గడపవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు యువకుడిలా ఉత్సాహంగా పనిచేయడానికి కారణం యోగానే అని ప్రత్తిపాటి చెప్పారు. మనసును, బుద్ధిని, శరీరాన్ని నియంత్రించే అద్భుత పురాతన ప్రక్రియ యోగా అని, భారతీయ సంప్రదాయంలో యోగా ఒక భాగమని ప్రత్తిపాటి తెలిపారు. ఉరుకుల, పరుగుల జీవితంలో తాము ఏం కోల్పోతున్నామో చాలామందికి తెలియడం లేదని, యోగా...ధ్యానం వంటి వాటిద్వారా వెలకట్టలేని ఆరోగ్యాన్ని పొందవచ్చన్న నిజాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. రోజూ యోగా చేసేవారు ఒక్కరోజు చేయకపోయినా ఏదో కోల్పోయినట్టుగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విజయ్ భాస్కర్ గారు, డాక్టర్ సుధీర్ తదితరులున్నారు.

# మానసిక ఒత్తిడికి యోగా సరైన మార్గం

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం : ఎంపీ హరీష్ బాలయోగి






**జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రతి మనిషి తన జీవితంలో పడే మానసిక ఒత్తిడికి యోగా సరైన మార్గం అని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగి అన్నారు.ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని తెలిపారు.మానసిక ఒత్తిడి కారణంగా మనిషి ఆరోగ్యంగా పాలవుతారని ఒత్తిడి ని అధిగమించాలంటే యోగా సాధన తప్పనిసరిగా అలవరుచుకోవాలని సూచించారు. యోగా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పాలనే ఈ నెల 21 న వైజాగ్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కూడా హాజరు అవడం యోగా యొక్క ఆవశ్యకతను ప్రజలకు అర్థం అవుతుందని తెలిపారు.వైజాగ్ లో జరిగే ఈ యోగాంధ్రా కార్యక్రమం గొప్ప విశిష్టతను సంతరించుకుంటుందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.అనతరం ఇటీవల ఉగ్రవాదం పై భారతదేశ గళాన్ని అయిదు దేశాలకు వినిపించి వచ్చిన తరుణంలో ఎంపీ హరీష్ బాలయోగిని కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం దుశ్శాలువాలతో సత్కరించారు.

# రూ.10వేల విలువగల పాఠ్యపుస్తకాలు అందజేత

## పాఠశాల రిటైర్డ్ హెచ్ఎం శంకర్రావు ఉదారత



**వేపాడ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని దబ్బిరాజుపేట మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ చేసిన పూర్వ ప్రధానోపాధ్యాయులు రెడ్డి శంకర్రావు ఉదారతతో రూ. 10వేల విలువ గల పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. గురువారం దబ్బిరాజుపేట పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లను అందించారు. అలాగే ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల రిటైర్డ్ హెచ్.ఎం రెడ్డి శంకరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వరప్రసాద్, ఆర్. చల్ల నాయుడు, ఇతర ఉపాధ్యాయ బృందం పాఠశాల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సోంపురంలో సీసీ రోడ్డు నిర్మాణంకు ఎంపీపీ భూమి పూజ

## రూ. 2లక్షల మండల పరిషత్ నిధులు.




**వేపాడ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సోంపురం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్) గురువారం భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన చింతల వీధిలో రోడ్డు శిధిలావస్థకు చేరుకోవడంతో మండల పరిషత్ నిధుల నుండి రూ.2లక్షలు మంజూరు చేసి సీసీ రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వైయస్సార్సీపి నియోజకవర్గ బీసీ కార్పొరేషన్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, మండల ప్రాదేశిక సభ్యులు ఆకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు తొండవరపు మల్లేశ్వరరావు, పత్రి కాళీ, కోటమశెట్టి గణపతి,పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. ?

# మురమళ్ళ లో పవర్ లిఫ్టింగ్ పోటీలు..











**ఐ. పోలవరం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** పవర్ ఫిట్నెస్ జిమ్ జోన్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం మురమళ్ళ గ్రామంలో జిమ్ లో శిక్షణ పొందుతున్న యువకులకు స్క్వాడ్, డెడ్ లిఫ్టింగ్, బెంజ్ ప్రెస్, -2025 పోటీలు జరిగాయి. పవర్ ఫిట్నెస్ కోచ్ షేక్ వల్లి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిత్యం వ్యాయమం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతంగా జీవించవచ్చు అని అన్నారు. అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొనున్నట్టు వివరించారు. 3 విభాగాల్లో మాస్టర్స్, బాయ్స్ మొత్తం 3 కేటగిరిలకు సంబంధించి మెన్ 45, 66, 76, కిలోల మాస్టర్స్, బాయ్స్ విభాగాలు పాల్గొనగా, 45 కిలోల విభాగానికి సంబంధించిన రవికుమార్ 334 కేజీల బరువులు ఎత్తి మొదటి బహుమతిని, 66 కిలోల విభాగానికి సంబంధించిన పి. ప్రసాద్ 345 కేజీల బరువులు ఎత్తి మొదటి బహుమతిని, 76 కిలోల విభాగానికి సంబంధించిన మొదటి బహుమతి ఎస్. సతీష్ 430 కేజీల బరువులు ఎత్తి సాధించారు. మొత్తం 3 కేటగిరిలకు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను 30మందికి విజేతలతో పాటు చాంపియన్ ఆఫ్ చాంపీయన్ విన్నర్‌కు ట్రోఫి, నగదు పురస్కారాలు, మెరిట్ సర్టిఫికెట్, మెడల్, నేషనల్ షీల్డ్‌లను అందించారు. కార్యక్రమంలో జిమ్ కోచ్ వలితో పాటు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చందోలు సెక్టార్ సూపర్వైజర్ గా జ్యోతిలక్ష్మి బాధ్యతలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా బి జ్యోతిలక్ష్మి బాధ్యతలను గురువారం స్వీకరించారుఈమె నిజంపట్నం మండలం పల్లపట్ల ప్రాజెక్ట్ నుండి సాధారణ బదిలీపై పిట్టలవానిపాలెం మండలం చందోలు సెక్టార్ కు వచ్చారు నూతన బాధ్యతలు చేపట్టిన సూపర్వైజర్ బి జ్యోతిలక్ష్మి ని ఖాజీపాలెం సెక్టర్ సూపర్వైజర్ రాధా పుష్ప గుచ్ఛం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు చందోలు సెక్టర్ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు మర్యాదపూర్వకంగాకలసి సగర్వంగా ఆహ్వానం పలికారుఈ సందర్భంగా సూపర్వైజర్ బి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అంగన్వాడి చిన్నారుల విద్య ఎదుగుదలకు కృషి చేస్తామన్నారు అంగన్వాడి చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని తెలియజేశారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పాట్లుపై.. అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 21న (శనివారం) జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గల సచివాలయానికి 9 వెన్యూలు ఏర్పాటుచేసి అన్ని గ్రామాలలో దాదాపు 750 వెన్యూలు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు సంబంధించిన ఎండిఓ లు, ఎమ్మార్వోలు, ఎంఈఓ లు, ఎంఎస్ ఓ లు, ఏపీవోలు, వెలుగు ఏపీ ఎం లు అన్ని విభాగాల అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూప్రజల అందరికీ ఆరోగ్యం కోసం యోగా అని.. ప్రతిరోజూ అందరూ చేయాలని పిలుపిచ్చారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా యోగ దినోత్సవంలో అందరూ పాల్గొనాలని అన్నారు. పార్టీలను పక్కన పెట్టి.. అందరూ పాల్గొనాలని.. శవ రాజకీయాలు చేయవద్దని.. ప్రతిపక్షాలను కోరుతూ యోగా అందరూ చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్ కుమార్, కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వరి విత్తనాల పంపిణీ ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ





**అనకాపల్లి జిల్లా నాతూరు మండలం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో ఖరీఫ్ 2025 వరి విత్తనములు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చు వరి విత్తనములను రైతులు సకాలంలో తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని రైతులు అంతా ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సాగించాలని నేల సారం తగ్గుతున్నందున నేల సారం ఏ విధంగా పెంచాలి అనేది రసాయన మందులు తగ్గిస్తూ ప్లాస్టిక్ క్రమీప తగ్గించాలని భావితరాలకు మెరుగైన భూసారం కలిగిన భూమిని ఇవ్వగలరని రైతు సేవా కేంద్రంలో ద్వారా విత్తనములు పురుగులు మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని సుగుణ తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు సీనియర్ నాయకులు అంకంరెడ్డి ఎర్రపాత్రుడు శెట్టి గోపి పైల పోతురాజు శెట్టి నానాజీ గోవింద్ బి ఏ ఏ డి సత్యనారాయణ నవీన్ విహెచ్ఎ రవితేజ లీలం ప్రియాంక బీహెచ్ఎ శ్రావణి మండలం నుంచి వచ్చిన రైతులు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలు తెలిసి వారమైన రాని ఉపాధ్యాయుడు

## ఉఫాధ్యాయుడు రాక కై ఏదురు చూస్తున్న విధ్యార్థులు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** బదిలీలతో గిరిజన ప్రాంతాల్లో ఖాళీ అయి పట్టణాలకు తరలి పోతున్న ఉఫాధ్యాయులు.. దీంతో చాలా గ్రామాల్లో ఏజెన్సీ ప్రాంతంలో బడులు శతకల బడి ఉన్న పరిస్థితి నెలకొంది. అనేక మారుమూల గిరిజన ఆదివాసీ గ్రామాల్లో బడులు తెరిచి దాదాపు వారం కవొస్తున్న నేటికీ చాలా చోట్లా టీచర్స్ వెళ్ళలేని పరిస్థితే ఉన్నట్టు తెలుస్తుంది. ఈ కోవకు చెందినదే కొయ్యూరు మండలంలో పలు స్కూల్స్ ఉన్న బోగట్టా. భూదరాళ్ళ పంచాయితీ శివారు '. గరిమండ ' గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గతంలో పనిచేసిన టీచర్ ఉన్నత చదువుల అభ్యసన కొరకు సెలవు తీసుకోవటం వంటి క్రమంలో ఈ పాఠశాలకు దూరపాలెం పనిచేసే చిన్నిబాబు అనే ఉఫాధ్యాయుడుని డిప్టేషన్ పై ఈ పాఠశాలకు అధికార్లు పంపించారు. ప్రస్తుతం బదిలీల కారణంగా చిన్నిబాబు అనే టీచర్ మళ్ళీ ఈ పాఠశాలకు గైరహజర్ కావటంతో ఈ పాఠశాల వారం అయినా పునః ప్రారంభం కావస్తున్నా తిరిగి తెరుచుకొకపోవటం బాదకరం అని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబధిత విద్యా శాఖ అధికార్లు కు పిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల గ్రామస్తులు టీచర్స్ తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత పాఠశాలలకు వెళ్లేందుకు అవసరమైన సరిపికెట్లు ఇచ్చే నాథుడు లేక నూతనంగా జాయిన్ అయ్యే పిల్లలు మరింత ఆత్రుతగా ఎదురు చేస్తున్న పరిస్థితి. విద్యా శాఖ అధికార్లు తక్షణమే స్పందించి పాఠశాల ను తెరవాలని పిల్లల తల్లిదండ్రులు కొర్ర తిరుపతి, పండ్రా పరమేశ్వరరావు, వెలుసూరీ రాజేశ్వరరావు తదితరులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాత్ర బహ్ను భాషా ఉఫాధ్యాయులను ఐటిడిఏ నియమించిందని గరిమండ ప్రస్తుతం వారు లేకపోవటంతో పాఠశాల ఎవ్వరూ లేక పిల్లలే తెరుచుకుంటున్నట్టు పిల్లల తల్లిదండ్రులు తెలియజేసారు.

# రాజేంద్రపాలెంలో చోరీకై విఫలయత్నం..!

## ఇంట్లో గదులను చితకకొట్టి పైశాచికత్వాన్ని చాటుకున్న గుర్తుతెలియని వ్యక్తులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో బుధవారం రాత్రి ఒక ఇంట్లో చోరీకై గుర్తుతెలియని వ్యక్తులు విఫల యత్నం చేసారు. గ్రామానికి చెందిన కామోజు మోద నాగ మహేష్ కు చెందిన ఇంట్లో చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు, ఇంట్లోనే కొన్ని విలువైన పత్రాలను చోరీ చేయడానికి యత్నించి, కుదరకపోవడంతో ఇంట్లోనే మంచం తదితర సామాగ్రిని చిందరవందరగా చేయడంతో పాటు, తలుపులను చితకకొట్టి పైశాచికత్వాన్ని చాటుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై బాధితులు కొయ్యూరు పోలీసులను ఆశ్రయించి, గుర్తుతెలియని వ్యక్తులు కేవలం కక్షపూరితంగానే తమ ఇంట్లో చోరీకి యత్నించినట్టు, వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన పిర్యాదు లో విన్నవించారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మెయిన్ సెంటర్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఒక అనాధ వ్యక్తి చనిపోవడంతో విషయం తెలుసుకున్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. సొంతవారికి దహన సంస్కారాలు చేయడానికి నామోషీగా ఫీల్ అవుతాం వారిని పట్టించుకోకపోవడం లాంటివి జరుగుతున్న ఈ రోజులలో.. అనాధ శవాలను, మూగజీవాలను హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం అంత్యక్రియలు చేస్తూ మానవత్వాన్ని చాటుకున్న భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి ఎక్కడా ఎవరూ.. అనాధలుగా పోకూడదని సంకల్పంతో తనకు చేతనైన సాయం చేస్తూ అంత్యక్రియలు. నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని చూసిన మెయిన్ రోడ్ లో వ్యాపారస్తులు బాటసారులు పలువురు నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాన్ని అభినందించారు,

అఖండ భూమి

శుక్రవారం 20-06-2025

# రాజపూడి రేషన్ షాప్ ఇన్చార్జి డీలర్ గా నంగన సుబ్బలక్ష్మి శ్రీనివాస రావు

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి రేషన్ షాప్ నెంబర్0418015 డీలర్ నంగన నాగేంద్ర అవకతవకలకు పాల్పడటంతో సస్పెండ్ చేసి ఇన్చార్జిగా కీర్తన మహిళా శక్తి సంఘం చెందిన నంగన సుబ్బలక్ష్మి శ్రీనివాసరావుకు ఇన్చార్జిగా బాధ్యత అప్పగించిన ప్రభుత్వం గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నంగన శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. రేషన్ సరుకులు తీసుకునే ప్రజలకు సక్రమంగా రేషన్ అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఉప్పలపాటి బుల్లి అబ్బులు, నంగన నారాయణరావు, కందుల సత్యనారాయణ, బత్తుల వెంకన్న బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముట్టడించిన మున్సిపల్ కార్మికులు

### కే చంద్రశేఖర్ సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కే రాజనర్సు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ చాంబర్ ను మున్సిపల్ కార్మికులు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుందారం రాజనర్సు మాట్లాడుతూ. ఈరోజు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు కమిషనర్ కు ఎస్ఐలకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించకపోవడంలో విఫలమైనట్లు తెలిపారు. దానికి తోడు కార్మికులకు కొత్త సమస్య లు తీసుకురావడం వలన ఆగ్రహించిన మున్సిపల్ కార్మికులు మున్సిపల్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో మున్సిపల్ కార్మికులందరూ మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ను గురువారం ముట్టడించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు రావలసిన నెలకు నాలుగు సెలవులను ఆదివారం నాడు రద్దు ఆరోగ్యరీత్యా లేదా కుటుంబ సమస్యలతో ఉన్న కార్మికుడికి బదిలీ పెట్టుకున్న అవకాశాన్ని కల్పించాలని పాత కార్మికులను తీసుకోవాలని అన్నారు. ట్రాక్టర్లకు డ్రైవర్లు ఆటో లకు డ్రైవర్లకు ఇన్సూరెన్స్ చేయిస్తానని అలాగే బండ్లను ఫిట్నెస్ చేపియాలని వారు డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ రాజేందర్ రెడ్డి ఆదివారం సెలవు ఇస్తానని పీఎఫ్, ఈఎస్ఐ తొందరగా క్లియర్ చేస్తానని బండ్లను ఫిట్నెస్ చేసి చేయిస్తానని బదిలీ పెట్టుకునే అవకాశాన్ని సంబంధ అధికారులు తెలుసుకొని పెట్టుకునే అవకాశం కల్పిస్తానని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు వారింట్లో ఉద్యోగం పెట్టుకునే విధంగా చూస్తాన ని వారు మాట ఇవ్వడంతో ఈ ముట్టడిని తాత్కాలి ఆపడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూదం అరుణ్ ,మున్సిపల్ యూనియన్ నాయకులు సంతోష్, దీవెన, శివరాజవ్వ, సావిత్రి, ఇంద్ర, బైండ్ల సులోచన, జ్యోతి ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే కుల సంఘాల అభివృద్ధి

### కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణ రెడ్డి..









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కుల సంఘాల సమిష్టి ఐక్యత కృషితోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతారని కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే సహకారంతో, ఆయన సొంత నిధులతో రేకుల షెడ్డు ను నిర్మించి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆలయాలు, అభివృద్ధిలో తన సొంత నిధుల నుండి కుల సంఘాలను ఆదుకోవాలని ఉద్దేశంతోనే ప్రణాళికతో ముందస్తుగా వారికి సహకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా వైద్య రంగాలలో సత్తా చాటి రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేస్తే మీరు ఇతరులకు సహకరించగలరని ఆయన అన్నారు. జంగంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం తో పాటు ఇతర కుల సంఘాల వానం మేరకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ సమస్య లేకుండా రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం'



**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి భీంగల్,, జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ గంగారాయి గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. తహాశీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కారిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు భూ సమస్య లేకుండా చేయడమే తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు రెవెన్యూ శాఖ నిర్విరామంగా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మల్లేష్, సాయ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ సృజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షుడు సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ,, సర్వే అధికారులు,సలహా కమిటీ సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేటలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** బీబీపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ కళ్యాణ మండపంలో బీబీపేట మండల బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్ మండల నూతన బీజేపీ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నర్సాగని సంతోష్ గౌడ్, కందుకూరి స్వామి గౌడ్, పొన్నల మల్లేశం, చిన్న మల్లారెడ్డి, ఉప్పు నారాయణ, ధర్మగారి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పిడుగు శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్ కార్యదర్శులుగా చెన్నము సిద్ధరాం రెడ్డి, మెట్టు రవీందర్, దాకురి అమ్రేష్, బుర్రగారి రవీందర్, లింగాల వంశీ గౌడ్, కోశాధికారిగా మామిడాల రమేష్, యువ మోర్చా అధ్యక్షులుగా చింతకుంట్ల సంతోష్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా లక్కర్స్ సంధ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బాల్ నర్సయ్య, కిషన్ మోర్చా అధ్యక్షులుగా ధర్మారెడ్డి, ఓ బి సి మోర్చా అధ్యక్షులుగా మహేందర్ లకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం నూతన మండల కార్యవర్గాన్ని బూత్, మండల, జిల్లా నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత , అభివృద్ధే నా ధ్యేయం చైర్మన్ ఆరెకపూడి గాంధీ









**రంగారెడ్డి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** 3 కోట్ల 30 లక్షల రూపాయలతో ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన క్రిస్టియన్ స్మశాన వాటిక పార్క్ లను ప్రారంభోత్సవం చేసిన పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ.... ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, శంషిగుడా, హెచ్ ఎం టి శాతవాహన నగర్ కాలనీలలో రూ. 3 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు క్రిస్టియన్ స్మశాన వాటిక, పార్క్ అభివృద్ధి నిర్మాణము పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ ,నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 3 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన మరియు మరియు క్రిస్టియన్ స్మశాన వాటిక, పార్క్ లను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, శేరిలింగంపల్లి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ హిందూ,ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను నిర్మిచుకోవడం జరిగినది . ఒక కోటి రూపాయలతో క్రిస్టియన్ స్మశాన వాటిక ను సకల సదుపాయాలతో ,అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దడం జరిగినది అని, ఈ స్మశాన వాటికలో అంత్యక్రియల ఫ్లాట్ ఫారం, అడ్మినిస్ట్రేషన్ భవనం ,అంతర్గత రోడ్లు ,టాయిలెట్లు ,వాటర్ ఫౌంటైన్,స్నానాల గదులు , మనిషి జీవిత చరిత్ర సైకిల్ మనిషి పుట్టుక మరణించే వరకు) తెలిపే జీవిత చక్రం ను చిత్రాల తో కూడిన గోడను మరియు సమాశం వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ గారు అన్నారు. అదేవిధంగా ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం కలిపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగినది అని,మనిషి మరణాంతరం చివరి దశలో అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల వసతుల కలిపించడం జరిగినదని చైర్మన్ గాంధీ తెలియ చేశారు . ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, ప్రజలు ఉదయం, సాయంత్రం పూట వాకింగ్ చేసుకోవడానికి, ఓపెన్ జిమ్ చేసుకోవడానికి, పిల్లలు వృద్ధులు కాలక్షేపానికి పార్కులు ఎంతగానో దోహదపడుతాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు...**

మంజూరైన అభివృధి పనుల వివరాలు ఎల్లమ్మ బండ లో రూ.100.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన క్రిస్టియన్ స్మశాన వాటిక ను ప్రారంభించడం జరిగినది,ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి నుండి శంషిగుడా ప్రభుత్వ పాఠశాల వరకు హై టెన్షన్ లైన్ కింద లింక్ రోడ్డు రూ.1కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు,హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీలో రూ.80 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టిన పార్క్ అభివృద్ధి నిర్మాణం పనులు మరియు సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగినది, పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన క్రిస్టియన్ స్మశాన వాటిక మరియు పార్క్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగినదని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, డివిజన్ పాస్టర్లు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి 11 ఏళ్ళు పూర్తి








**బెల్లంపల్లి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సభ వికసిత్ భారత్ అభియాన్ %-% ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి 11 ఏళ్ల పూర్తి సందర్భంగా గురువారం పట్టణ అధ్యక్షురాలు దారా కల్యాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి, మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముక్య అతిదులు మాట్లాడుతూ...నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధించిన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా:81 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్, 15 కోట్ల హౌస్ హోల్డ్లు ఉజ్వల,హౌస్,విద్యుత్ లభ్యతతో సౌకర్యవంతమైన జీవితం రైతులకు 2,425 రూపాయలతో మద్దతు ధర పెంపు,6,000 రూపాయల వార్షిక సహాయం. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా 10 లక్షల కోట్లకు పైగా రుణాల పంపిణీ, 2014 నుండి 2024 వరకు 24 రెట్లు పెరిగిన మొబైల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,ఇంకా ఎన్నో అభివృద్ధి పథకాలు ఈ పథకాలను శక్తి కేంద్ర స్థాయిలో నిర్వహించాలని తెలియజేయం జరిగింది.వికసిత్ భారత్ %-% సబ్కా సాథ్, సబ్కా వికాస్,సబ్కావిశ్వాస్,సబ్కా ప్రయత్న్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమజీ,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు పులుగం తిరుపతి,జిల్లా కార్యదర్శి కోయల్కార్ గోవర్ధన్,తాండూర్ మండల ఇంచార్జ్ మద్దెర్ల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాసా కమల, సీనియర్ నాయకులు బుర్రెడ్ల కేశవ రెడ్డి, గిసా రాములు,వొడ్నాల స్వామి, జీదుల రాములు,బల్ల తార, యేల్పుల రాజయ్య,గంపల చంద్రమౌళి, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శంకర్,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కలేపల్లి నవీన్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింహ, పట్టణ ఉపాధ్యక్షులు బసబోయిన యుగేందర్,సల్లం సుమలత,గంధం అనిల్,గాండ్ల మహేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ కునురాజుల, కార్యదర్శులు :ఇల్లెందుల ఊహ ప్రసన్న,గోడిసెల రాజేశేకర్, బూత్ కార్యకర్తలు :షేక్ గౌస్ బాబా తొటపల్లి ఓం సాయి,కోధాటి కళావతి,చింతకింది లావణ్య,రాజేశ్వరి,నల్లుల సంగీత,మధుకర్,పోతురాజుల శంకర్,గరేపల్లి రాకేష్,గౌస్ షేక్ బాబు,అలాగే ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు,నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించేందుకు అందరమూ కలసి ముందుకు సాగుదాం అని సామూహికంగా ప్రతిజ్ఞ చేయటం జరిగింది...

# ఆది పరాశక్తి భక్తుడు మోడీజీ....





### సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలవారీగా బిజెపి విజయదుందిబి...

### నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్ల అడ్రస్ ఎక్కడ సారు...?

### గల్లీ నుండి ఢిల్లీ దాకా బిజెపి దండు... ప్రతి కార్యకర్త టిఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలి...

**రంగారెడ్డి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రతినిధి (కే.బీ.రాజు). ముక్కు వంకర పోయింది. మూతి మరోపక్క వంగింది. అస్తిపంజరంల తెలంగాణను దొరికింది దొరికినట్లు దోచుకున్న వారికి బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమయ్యాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షులు షిండే మీనా టిఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీలను సంయుక్తంగా దుయ్యబట్టారు, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సీసీ రోడ్లు తప్ప త్రాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు ముక్కు మీద వేలు వేసుకున్నారని మీనా ఆరోపించారు, చిన్నచిన్న సమావేశాలు ఏర్పాటు చేసి ఫోటోలో దిగి సోదరులు ఫోజులు ఇవ్వడం సరి కాదని ప్రజా సంక్షేమం కోసం ప్రజల అందరిని బాగోగులు చూసినప్పుడే తెలంగాణ రాష్ట్రం ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు, పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, పరిసర కాలనీలలో నిరుపేదలకు గూడు లేక పల్లడిల్లుతున్న ఒక పాలకుడు కూడా నీటి వరకు పట్టించుకున్న బాబన్న పోలేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయన్నారు, పేదోడికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది, లక్షలాదిమంది ఇండ్లు లేక అద్దాలు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతుంటే కొంతమంది ఉన్న డబుల్ బెడ్ రూమ్ లోకే పెసర పెడుతున్నట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు, ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి తీసుకువస్తే పరిస్థితి ఆమె దుయ్యబట్టారు, ప్రజల పక్షపాతి, భరతమాత ముద్దుబిడ్డ, కాళీమాత భక్తుడు మోడీజీ ఉన్నంతవరకు ఏ పార్టీ ముందుకు రాదని వచ్చిన మన రాష్ట్ర ప్రధాని అంత అభివృద్ధి ఇప్పటివరకు ఎవరు చేయలేదని ఆమె సూచించారు, గాలికి ఎగిరిపోయే కాగితం లాగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఎగురుతుందని దానిని లెక్క చేయకుండా రాబోయే స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్,బిజెపి పార్టీలకే బహాబాయి పోటీ ఉంటుందన్నారు. తెలంగాణలో ఏ జిల్లా చూసినా అభివృద్ధికి నోచుకోలేక దీనస్థితిలో అన్నదాతలు అన్నమో రామచంద్రా అంటూ అల్లాడుతున్న ఏ ప్రభుత్వం 75 సంవత్సరాల నుండి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు, అవగాహన లేని కొంతమంది పాలకులు ఉన్నదాంట్లోనే చించుకు తిన్నట్లు రాజీవ్ గృహకల్పను అధోగతి పాలు చేసి నిరుపేదలను అనగదొక్కాలని అన్నారు, ఏది ఏమైనా శేర్లింగంపల్లి, కూకట్పల్లి, రాజేంద్రనగర్, బేగంబజార్, ఇతర నియోజకవర్గాలలో కూడా బిజెపి విజయ దంకా మోగిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో మోడీజీ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగులను ఆదుకోవాలని నియోజకవర్గ అధ్యక్షురాలు షిండే మీనా విజ్ఞప్తి చేశారు

# విద్యాభివృద్ధితో పాటు, పరిశోధన సమాజ ప్రయోజనాలకు ఉపయోగపడాలి"




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** భీమ్‌గల్, జూన్ 19– నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని చేంగల్ గ్రామానికి చెందిన మోతె తిరుపతి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్‌లో ఉన్న చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం నుండి కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్ డి పట్టాను పొందారు. ప్రొఫెసర్ యం రవీందర్ పర్యవేక్షణలో "డిజైన్ సింథసిస్ అండ్ మొలిక్యూలర్ డాకింగ్ అఫ్ నొవెల్ 7 – అజా ఇండోలే దేరివేటివ్స్ ఆస్ ఏంటిక్యాన్సర్ ఏజెంట్స్" అనే అంశంపై ఆయన డాక్టరేట్ పరిశోధనను కేంద్రీకరించారు. గురువారం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌డి పట్టాను విశ్వవిద్యాలయం డైరెక్టర్ %డ% చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి అధికారికంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "కెమిస్ట్రీ పరిశోధన యొక్క కీలక పాత్రను ఆయన నొక్కిచెప్పారు, ఇది విద్యాభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా సామాజిక శ్రేయస్సును కూడా బాగా మెరుగుపరచాలని పేర్కొన్నారు" ఈ కార్యక్రమం లో పలువురు వక్తలు మాట్లాడుతూ కెమిస్ట్రీ విభాగం యొక్క విద్యా మరియు పరిశోధన ప్రయత్నాలలో కీలక విజయాన్ని సూచిస్తుంది, జ్ఞానం మరియు సామాజిక పురోగతి రెండింటినీ ప్రోత్సహించడంలో ప్రభావవంతమైన పరిశోధన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. తిరుపతి పిహెచ్డి సాధించడం పట్ల చేంగల్ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం , ప్రొఫెసర్ ఎం. రవీందర్ (రిజిస్ట్రార్), ప్రొఫెసర్ క్రిస్టోఫర్ రూబెన్ (డీన్ ఆఫ్ రీసెర్చ్ %డ% డెవలప్‌మెంట్), డీన్ అడ్మనిస్ట్రేషన్ కవిత, ప్రొఫెసర్ బి. రాజేందర్ రెడ్డి (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్), ప్రొఫెసర్ జగదీష్ కుమార్ ఈగ (డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్), మరియు గాదె రాంబాబు (అసిస్టెంట్ రిజిస్ట్రార్ %డ% పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) వంటి అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా కి చెందిన ఒక మారుమూల గ్రామం నుంచి ఎదగడం గ్రామంకే కాకుండా జిల్లా విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులకు అబ్బాయి మీద గర్వం ఉందని కుటుంబ సభ్యులు సంతోషపడుతున్నారు ఇంత గొప్ప అవకాశం మా అబ్బాయికి వచ్చిందని ఈ సంతోషాన్ని చెప్పలేకపోతున్నామని కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు ఈ కార్యక్రమంలో వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని కుటుంబ సభ్యులు చెప్పడం జరిగింది

# స్పెషల్ డ్రైవ్ ద్వారా జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 110 మొబైల్ ఫోన్ల రికవరీ




బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు.

ఫోన్ పోయిన,చోరికి గురైనా %ఞఞ.ఎవఅఙ.స్తశీజ.అఅ% లొ రిజిస్టర్ చేసుకోవాలి ..

మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం..

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ వెల్లడి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 110 మొబైల్ ఫోన్లను ( సుమారు 16 లక్షల విలువగల) మొబైల్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఇప్పటివరకు 3263 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి అన్నారు. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ వివరాలు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉందని అన్నారు. ఫోన్ పోయినవారు మొబైల్ పోయినవారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేయాలని వివరించారు. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (10) రోజులలో ఈ టీం అధికారులు 110 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా 110 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సబ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్.ఎస్.ఐ బాలరాజ్ గారిని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకోవాలని తెలిపారు.

# యశోదలో విజయవంతంగా కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీ

సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో తీవ్రమైన ఎడమ కాలు నొప్పి, వాపు, ఫుట్ అల్సర్ వంటి గాయాలతో బాధపడుతున్న పల్లె రాములు ( 49 ) సర్జరీ చేసి విజయవంతంగా ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ యశోద కన్సల్టెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్, డయబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని ఉత్తమమైన నిపుణుల బృందం ఎడమ సాధారణ ఇలియాక్ ధమని (సి.ఐ. ఏ) స్టెంటింగ్, సాధారణ తొడ ధమని, ఉపరితల తోడ ధమని (ఎస్.ఎఫ్.ఏ) ఫిమోరల్ అర్టరీ (ఎస్.ఎఫ్.ఏ. పూర్వ టిబియల్ ఆర్టరీ (ఏ.టి.ఏ) యాంజియోప్లాస్టీ వంటి చికిత్సను ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తయిందన్నారు. రాములు పల్లె కుడి కాలి బొటనవేలుకి గాయం కావడంతో కుడి కాలు నొప్పి, వాపు, పాదంలో పుండు వంటి సమస్యలతో 11 ఏప్రిల్ 2025 హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. పేషంట్ కి పెరిఫెరల్ ఆర్థరీ డిసీజ్ (పి.ఏ.డి.) ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. వ్యాధి యొక్క తీవ్రత దృష్ట్యా, అనుభవంతులైన వైద్య బృందం ఐవీ యాంటీబయాటిక్స్ తో చికిత్స అందించినట్లు తెలిపారు. పేషంట్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి, లక్షణాల నుండి ఉపశమనం పొందేందుకు స్టంటింగ్. యాఇజియోప్లాస్టితో సహా సమర్ధవంతమైన వాస్కులర్ సర్జరీని చేయడం జరిగిందన్నారు. ఈ కేసు ముదిరిన వయస్సు, మధుమేహంతో కూడిన తీవ్రమైన పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధికి ఒక అద్భుతమైన ఉదహరణ అని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక నిర్ధారనతో మేము రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామని తెలిపారు. అనుభవంతులైన వైద్యుల పర్యవేక్షణలో మల్లయ్యా త్వరగా కోలుకుని ఏప్రిల్ – 12, 2025 న డిశ్చార్జ్ అయ్యారన్నారు. గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగాడ, మలక్పేట, హైటిక్ సిటీ), 5వేల పడకలు కలిగి ఉన్న అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యలచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పోరేట్ వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుందన్నారు. అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. యశోద హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జంగంపల్లిలో వికసిత భారత్ సంకల్ప సభ విజయవంతం

కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలోనీ వాసవి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓిముఖ్య అతిథిగాకామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాజీ %మీరూ% అరుణా తార హాజరై అనంతరం వాసవి గార్డెన్స్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అరుణా తార మాట్లాడుతూ నరేంద్రమోదీ గత 11 సంవత్సరాలుగా అనేక విజయాలు సాధించడం జరిగిందని ఆర్థికంగా, సాంస్కృతికంగా, దౌత్య పరంగా, అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపించడంలో నరేంద్ర మోదీ విజయం సాధించారని అన్నారు. పల్లె నుండి పట్నం వరకు, గల్లి నుండి డిల్లీ వరకు జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ వాట ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో భారత్ ను విశ్వగురువుగా తీర్చి దిద్దడమే మోది లక్ష్యం అని అందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కంకణ బద్దుడై ఉండాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని మెజారిటీ సాధించిందనీ, అదే స్ఫూర్తితో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రాజంపేట మండల పరిధిలోని గుండారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తుల భద్రతా చైతన్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుళ్లు చిరంజీవి, చరణ్ పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై వివరంగా వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ అవసరం, శ్రద్ధగా డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే సీసీ కెమెరాలు నేరాల నిరోధనలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయో వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని వారు కోరారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ యోగ టీచర్ ఓట్లం శ్రీనివాస్ మండల పరిషత్ మీటింగ్ హాల్ లో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు యోగ క్లాసులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేడం మాట్లాడుతూ యోగ అనేది నేటి కాలంలో అందరు చేయవలసిన అవసరం ఉందని అందువలన శారీరక,మానసిక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.తేది.21.6.2025 రోజున బాన్సువాడ లోని అంబేద్కర్ భవన్ లో జరిగే యోగ కార్యక్రమానికి ఉదయం 7 గంటల కల్లా ప్రజా ప్రతినిధులు,ప్రజలు,అధికారులు,మీడియా సోదరులు అందరు తప్పక హాజరు కావాలని కోరారు.

# దౌర్జన్యంగా ప్రభుత్వ వైద్యాధికారిపై దాడి

ధర్నా నిర్వయించిన వైద్య సిబ్బందిశొ.!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 17 వ తేదీన రాత్రి సుమారు 8:45 సమయంలో కామారెడ్డి కల్కినగర్ లో నివాసం ఉంటున్న రామారెడ్డి వైద్యాధికారి డా.సురేష్ ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా దాడి చేసిన దేవునిపల్లి పిహెచ్ సి డీఈఓ రాజు (మాజీ రామారెడ్డిఉద్యోగస్తుడూ)అదేవిధంగా జుక్కల్ ప్రభుత్వ హాస్పిటల్ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే సుభాష్ వీరు ఇద్దరు అసభ్యకర పదాలతో, వ్యక్తిగత కారణాలతో, లేనిపోని అపనిందలు డాక్టర్ పై మోపి,దాడి చేశారు.ఈ యొక్క దాడి లో డాక్టర్ కి స్వల్పంగా గాయాలు అయ్యాయి. ఈ యొక్క దాడిని ఏకధాటిగా రామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది అందరూ ఖండిస్తున్నారు. జిల్లా వైద్యాధికారులు, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్ స్పందించి, దాడి చేసిన ఇద్దరిపై కట్టిన చర్యలు తీసుకోవాలని మేము అందరం కోరుతున్నాం. వీరి ఇద్దరి పై చర్యలు తీసుకొని యెడల జిల్లావ్యాప్తంగా అందరం ధర్నాలు చేస్తూ అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల సిబ్బందిని ఏకాదాటి పై తీసుకువచ్చి,న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయటం జరుగుతుందని మునుముందు వైద్య సిబ్బంది కి ఎలాంటి ఇబ్బంది. కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, వారిపై చర్యలు తీసుకొని యెడల మునుముందు ధర్నాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ధర్నాలో రామారెడ్డి సిబ్బంది తో పాటు అన్నారం పభుత్వ వైద్య సిబ్బంది. రాజంపేట ప్రభుత్వ వైద్య,బిక్కనూర్ వైద్య సిబ్బంది.కామారెడ్డి అర్బన్ వైద్య సిబ్బంది. పాల్గొన్నారు.

# పురనిపెట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఐకేపీ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థుల కు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలం, పురనిపేట్ గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యం లో గవర్నమెంట్ స్కూల్ పిల్లలకి డ్రెస్ లు భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ పురాణి పెట్ గ్రామం లో ఉన్న పిల్లలందరూ గవర్నమెంట్ స్కూల్ కి పంపించాలని తల్లిదండ్రులని చెప్పడం జరిగింది మరియు పిల్లలు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది మరియు పిల్లలకు టీవీ మొబైల్ వాడద్దు అని మొబైల్ ఫోన్ చూడకుండా చదువు పై శ్రద్ధ చూపాలి అని భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ చెప్పడం జరిగింది గ్రామంలో మహిళా సంఘాలు రుణాలతో పాటు సంఘం సమావేశం లో ఆరోగ్యం గురించి సామాజిక అభివృద్ధి అంశాలు గురించి స్కూల్ పిల్లలను గవర్నమెంట్ స్కూల్ కి పంపాలని సంఘం సమావేశం లో మాట్లాడుకొని తీర్మానం చేసుకోవాలని భీంగల్ ఎంపీడీవో మహిళా సంఘాలతో పాటు సర్వ సమాజ్ సభ్యులకు చెప్పడం జరిగింది మరియు ప్రభుత్వ పథకాలను గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు మరియు యువకులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్య క్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ %డ% సినియార్ సీసీ లు కుంట శ్రీనివాస్ పురస్తూ ఐకెపి సీసీ నరేష్ స్కూల్ హెడ్ మాస్టర్ వీడీసీ అద్యక్షులు శ్రీనివాస్,గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. దైడి.సురేష్, శీరం అను సాగర్ శివ క్రాంతి గ్రామ కార్యదర్శి జితేందర్ ఐకేపీ వి వో ఏ కృష్ణ సాగర్. వి వో. అద్యక్షులు.శ్యామల,ఐకేపీ మహిళలు స్కూల్ పిల్లలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# యాదవులకు తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి లేకపోవడం బాధాకరం



**సూర్యాపేట, జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** యాదవులకు తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి లేకపోవడం బాధాకరమని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యాదవ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ ఆత్మగౌరవ ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్లో యాదవ మంత్రులు లేకుండా ప్రభుత్వాలు లేవని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో 28 లక్షల జనాభా ఉన్న మంత్రి పదవి ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు పని చేస్తారని హెచ్చరించారు. యాదవులకు గొర్రెల పంపిణీ పథకం ఏమైందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని నామినేటెడ్ పోస్టులు, మంత్రి పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడింగ్ గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు మేకల కృష్ణ, అఖిలభారత యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తగుల జనార్దన్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు సుంకరబోయిన వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ గుద్దేటి సైదులు యాదవ్, కోడి లింగయ్య యాదవ్, బడుగుల సైదులు యాదవ్, కంచుగట్ల జానయ్య యాదవ్, నాగార్జున యాదవ్, సైదులు యాదవ్, కాసం రాము యాదవ్, ఉగ్గం నగేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# స్వాధీనం చేసుకున్న ఇరిగేషన్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ..

-ట్రెంచ్ కట్ చేసిన స్థలంలో ప్లాంటేషన్ చేయండి..

-ఎవరి ఒత్తిడికి లొంగకుండా పనులు పూర్తి చేయండి..

-మళ్లీ ఆక్రమణ జరగకుండా చూడండి..

-కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ 63వ జాతీయ రహదారి పక్కన నిజాంసాగర్ కాల్వ స్థలం కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని స్వాధీనం చేసుకున్న స్థలంలో మొక్కలతో ప్లాంటేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మూడు శాఖల అధికారులతో అన్నారు. మెండోరా నుండి నిజామాబాద్ కు వెళ్తూ మార్గమధ్యంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్న స్థలాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, ఎవరి ఒత్తిడికి లొంగకుండా పనులు పూర్తి చేసి, ఇరువైపులా ట్రెంచ్ కట్ చేసిన స్థలంలో మొక్కలతో ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. ఎకరం 38 గుంటల స్థలం చుట్టూ మొక్కలు నాటి, మళ్లీ ఆక్రమణలు జరగకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రాజా గౌడ్, తాసిల్దార్ సత్యనారాయణ, నీటిపారుదల శాఖ డి ఈ కృష్ణమూర్తి, ఆర్ఐ దశరథ్, మండల సర్వేయర్ రత్నాకర్, నీటిపారుదల శాఖ ఏఈలు నాగరాజు, ప్రభాకర్, జాన్వి, ఎస్సై తిరుపతి, పోలీసులు, మూడు శాఖల సిబ్బంది ఉన్నారు.

# డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25 వరకు గడువు పెంపు

రిజిస్ట్రేషన్ లో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

అందుబాటులో బీఏ,బీకాం బిఎఫ్ఎస్ఐ, టాక్సేషన్,కంప్యూటర్స్,బీఎస్సీ ఎంపిసి, బిజెడ్సి కోర్సులు

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25వ తేదీ వరకు గడువు పెంచడం జరిగినదని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని,వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు.దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఇప్పటికే రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా..మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని,ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని..ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.కళాశాలలో బిఏ,బీకాం,బీఎస్సీ ఎంపీసీ,బిజెడ్సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం"బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్",బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు.డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ను సంప్రదించాలని వారు తెలిపారు...

అఖండ భూమి

శుక్రవారం 20-06-2025

## పదవ తరగతి టాపర్ కి నగదు పారితోషికం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2024బి25 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఊడెం రాహుల్ కు దోమకొండకు చెందిన హైదరాబాద్ వాసి కంది రవి నాన్నమ్మ కంది వడ్ల ఆగయ్య గారి నర్సమ్మ జ్ఞాపకార్థం 5116/- రూపాయల నగదు పారితోషికం అందించారు.ఈరోజు పాఠశాల ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ విద్యార్థి 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధా, లక్ష్మీ ,ఉపాధ్యాయులు పన్యాల బాపురెడ్డి, బాలకిషన్, నిర్మలా, తపస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శర్మ, మొదలగువారు పాల్గొన్నారు.

### ప్రైవేట్ పాఠశాలల
## అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్.



**సూర్యాపేట, జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మలుచుకొని విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం ప్రైవేట్ పాఠశాలలు మోపుతున్నాయని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలు అనేక కోచింగ్ సెంటర్ల పేరుతోటి నవోదయ గురుకులం సైనిక్ పేర్లతోటి ఓలంపియాడ్, ఐపీఎల్, గ్లోబల్, ఐ పి ఎల్. ఇంటర్నేషనల్ సీబీఎస్సీ గ్లోబల్స్ అనే ఆకర్షణీయమైన పేర్లతో మాయ చేస్తూ, యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల నుంచి పుస్తకాలు, టై,బెల్ట్‌లు, డ్రెస్‌లు, మరెన్నో పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. కొంతమంది యాజమానులు డొనేషన్ పేరిట నర్సరీ నుండి పదో తరగతి వరకు రూ.1,50,000 వరకు వసూలు చేస్తున్నారని, ఇది తల్లిదండ్రులపై తీవ్ర భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య హక్కు చట్టం ప్రకారం నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉచితంగా కనీసం 25% సీట్లు ఇవ్వాల్సిన నిబంధనను అన్ని ప్రైవేట్ పాఠశాలలు తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.జిల్లా విద్యా అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే స్పందించి సంబంధిత యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, కప్పల సత్యం, మాధగోని మల్లేష్, ఒట్టే ఎర్రయ్య, శశిరేఖ, జయమ్మ, పిట్టల రాణి పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

దేశం కోసం ప్రాణత్యాగం చేసింది గాంధీ కుటుంబం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట, జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం (రెడ్ హౌస్) లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిధిగా కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ,మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న గ్రంధి నానాజీ, గొల్ల కోటి వెంకటరెడ్డి



**కాట్రేనికోన జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ముమ్మిడివరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం అసెంబ్లీ సిహెచ్ గున్నేపల్లి లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యోగా డే సందర్భంగా శిక్షణ కార్యక్రమం 21/06/2025 యోగ కార్యక్రమములకు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గొల కోటి వెంకటరెడ్డి కోనసీమ జిల్లా బిజెపి కోశాధికారి గ్రంధి నానాజీ కాట్రేనికోన మండల అధ్యక్షుడు మట్ట శివకుమార్ మమ్మిడివరం టౌన్ కన్వీనర్ కోనే రామమూర్తి కుడుపూడి దుర్గ ప్రసాద్ మట్ట సూరిబాబు గొల కోటి సాయిబాబు కార్యకర్తలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.


## ఖాళీ బిందెలతో నిరసన



**కాట్రేనికోన జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీ గత 3నెలల నెలల నుండి త్రాగునీరు లేక అల్లాడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు పట్టించి కోని పాలకులు, అధికారులు. ఈ సమస్య సీపీఎం పార్టీ దృష్టి కి రావడంతో గ్రామస్తులతో పాన్ లో మాట్లాడారు. ఈ విషయాన్ని ఆర్డబ్ల్యూఎస్ జేఈ సుబ్రమణ్యం దృష్టికి తీసుకెల్లినా ఫలితం లేకపోవడంతో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గా ప్రసాద్ మట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం లో గ్రామంలో తాగునీరు సరఫరా చెయ్యకపోవడ%శీ% బాధాకరంఅన్నారు . స్థానిక గ్రామ పంచాయతీ చెరువు లో ముందస్తు నీరును స్టాక్ పెట్టుకోక పోవడం తొందరగా చెరువు ఎ%శీ%డిపోయి%శీ%ది.కందికుప్ప ఆర్డబ్ల్యూఎస్ చెరువు నుంచి ఇస్తున్న వాటర్ నీ కొంతమంది మోటార్స్ బిగించడంతో మోటర్ లేని వారికి నీరు దొరకడం లేదు. అదే గ్రామంలో ఎస్సీ గ్రామానికి మరింత అధ్వానంగా నీళ్లు లేకపోవడం ఉపాధి కంటే త్రాగునీరు కోసం తిప్పలు పడుతున్నారు .అనీ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రత్యామ్నాయం ఆలోచన చేసి గ్రామానికి త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేని యడల గ్రామ ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేస్తాము అనీ తెలియ జేశారు నరసింహ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు ఇసుక పట్ల ప్రసాద్, కాశి సుహాసిని, కాశి భవాని, కాశి రమణమ్మ, ఇసుక పట్ల సీత, ఇసుక పట్ల మధుసూద,, కాకర నాగలక్ష్మి ,కాకర భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికా ర్జున అమ్మవార్ల అన్నప్రసాద వితరణకు విరాళం

**శ్రీశైలం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం,నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం,గా రూ 1,50,000/-శ్రీమతి కె. సీతాకుమారి, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన టిప్పర్..





**శంఖవరం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** కత్తిపూడి నుండి శంఖవరం మీదుగా రౌతులపూడి వైపు వెళ్లే వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ ఈ ప్రాంతంలో ప్రమాద ఘంటికలను మోగిస్తున్నాయి . మెట్ట ప్రాంతంగా పేరుగాంచిన శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని ప్రాంతం అంతా కూడా గ్రామీణ నేపథ్యం కలిగినదే. గ్రామీణ ప్రాంతంలో తిరిగే వాహనాలు అంటే ప్రజా రవాణా, నిత్యవసరాల రవాణాకు సంబంధించినవి అనుకుంటే పొరపాటే. ఇక్కడ తిరిగే వాహనాలన్నీ కూడా అధికార పార్టీ కొమ్ముకాస్తున్న బడా బాబులు అక్రమంగా తరలించుకుపోతున్న లాటరైట్, పెద్ద పెద్ద బండ రాళ్లను తరలించుకుపోతున్న భారీ, అతి భారీ సైజు కలిగిన టిప్పర్లు తిరుగుతున్నాయి. వీటిని నిలుపుదల చేసేందుకు ప్రజాప్రతినిధులు గాని, అధికారులు కానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోగా, వారి కళ్ళముందే వీటివల్ల ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నప్పటికీ కళ్ళులేని కబోదుల్లా నటిస్తున్నారు. ఇప్పటివరకు వేసవి సెలవులు కావడంతో ఎటువంటి ఇబ్బంది లేనప్పటికీ, ప్రస్తుతం పాఠశాలలను తెరవడంతో సైకిళ్లు, నడిచి వెళ్లే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా ఇక స్కూల్ బస్సులపై వెళ్లే విద్యార్థులు అయితే ఒక గంట అదనంగా లేదా తొందరగా బయలుదేరి వెళ్లాల్సి ఉంది. ఈ టిప్పర్లను నడిపే డ్రైవర్లకు కనీసం ప్రజలపైన, విద్యార్థులపైన, వాహన చోదకులపైన వారి క్షేమం గూర్చి ఆలోచించే విధానం లేకుండా ఇష్టా రాజ్యంగా మితిమీరిన వేగంతో వెళ్లడం, శృతి మించిన గ్యాస్ హారన్ లను మోగిస్తూ తీవ్ర భయాందోళనలను సృష్టిస్తున్నారు. ఈ భారీ టిప్పర్లను నడిపే వారికి కనీసం రోడ్ల భద్రత, రహదారి నియమాలు వంటి అంశాలపై కనీస పరిజ్ఞానం కూడా లేనివారిగా కనబడుచున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే శంఖవరం గ్రామ నడిబొడ్డులో ఒక టిప్పర్కు వెనుక చక్రాలు ఊడిపోయి సుమారు 50 మీటర్ల దూరం దొర్లుకు పోయిన ఘటన, ఆ సమీపంలోనే మరో టిప్పర్ ఒక గృహాన్ని ఢీకొట్టింది. ఈ ఘటన మరువకముందే శంఖవరం గ్రామ శివారులో గురువారం రాత్రి మరో టిప్పర్ పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ రహదారిలో రేయంబవళ్ళు టిప్పర్లు తిరుగుతూనే ఉండడంతో చిన్న, పెద్ద వాహన చోధకులు ప్రయాణించాలంటేనే భయపడే స్థితికి ఈ టిప్పర్లు తీసుకొచ్చాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కళ్ళు తెరచి టిప్పర్ల సంఖ్యను తగ్గించి, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయాల్లోనైనా నిలుపుదల చేయాలని ప్రజలు కోరుచున్నారు.

## తనను దుర్భాషలాడి, దాడి చేసిన యువతికి మద్దతుగా



శిరీషాబాయి ఆత్మహత్యాయత్నం అంటూ కట్టుకథలు

ఫేక్ వీడియోలు తీసి ఆమె పోలీసులను బ్లాక్ మెయిల్ చేస్తుంది

న్యాయవాది వేణు

**చిలకలూరిపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించటమే కాకుండా దాడి చేసిన పట్టణంలోని సుగాలీకాలనీకి చెందిన యువతిని వెనుకేసుకువచ్చి, పోలీసులను సైతం బ్లాక్ మెయిల్ చేయటానికి శిరిషాబాయి అనే మహిళ ప్రయత్నిస్తున్నదని న్యాయవాది వేణుబాబు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను యడ్లపాడులో ఉంటూ చిలకలూరిపేట పట్టణంలో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల తన పిల్లలను స్కూల్లో జాయిన్ చేయటానికి అవసరమైన బ్యాగులు, లంచ్ బాక్సులు కొనుగోలు చేయటానికి నరసరావుపేట సెంటర్‌లో ఉన్న ఓ షాపింగ్ మాల్‌కు వెళ్లానని, షాపింగ్ పూర్తి చేసుకొని బిల్లు చెల్లించే క్రమంలో చిన్నపిల్లవాడు వాటర్ బాటిల్‌తో ఆడుకుంటుండగా కౌంటర్ వద్ద ఉన్న సుగాలీకాలనీకి చెందిన యువతి దురుసుగా ప్రవర్తించిందని వివరించారు. నానా విధాలుగా దుర్భషలాడుతూ తనపై దాడి చేసిందని, ఇదే క్రమంలో బయట ఉన్న మరో వ్యక్తి కూడా తనపై, తన భార్యపై దాడి చేసి గాయపరిచినట్లు పేర్కొన్నారు.ఈ విషయంపై తాను 100 కు ఫోన్ చేయగా వారు పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లారని చెప్పారు. ఫిర్యాదు ను స్వీకరించారని, వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే తనపై దాడి చేసిన సుగాలీకాలనీకి చెందిన యువతికి మద్దతుగా శిరీషాబాయి అనే మహిళ తనను రాజీ చేసుకోమని పలుమార్లు బెదిరించిందని వెల్లడించారు.దీంతో పాటు షాపింగ్ మాల్‌కు చెందిన ప్రతినిధి కూడా తమదే తప్పు అని అంగీకరించి, క్షమాపణలు చెప్పటానికి ప్రయత్నించినా తాను ఎట్టి పరిస్థితిలో కేసు నమోదు చేయాలని చెప్పడంతో కేసు నమోదు చేశారని చెప్పారు. అయితే సుగాలీకాలనీకి చెందిన యువతికి మద్దతుగా ఈ నెల 15వ తేదీ స్టేషన్‌కు వచ్చిన శిరీషాబాయి 15 మంది మహిళలతో వీరంగం సృష్టించిందని, యువతిని బయటకు వదిలివేయాలని సీఐతో వాగ్వాదానికి దిగి బెదిరించిందని తెలిపారు. ఇందులో భాగంగానే సీఐ తనను దుర్భాషలాడినట్లు ఆరోపిస్తూ పురుగుమందు సేవించినట్లు నటించి, ఆసుపత్రిలో చేరి ఫేక్ వీడియోలు విడదల చేసిందని వివరించారు. తప్పు చేసిన వారికి మద్దతు ఇస్తూ, మరో తప్పుకు కారణమైన శిరిషాబాయిపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది వేణు కోరారు.

## రైతు సోదరులకు శుభవార్త ...

యడ్లపాడు స్పేస్ పార్కులో బార్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం




**చిలకలూరిపేట జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** బార్లీ పొగాకు కొనుగోలు కేంద్రం మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కృషి తో యడ్లపాడు మండలంలోని బొయపాలెం గ్రామము నందు స్పైసీ పార్క్ వద్ద జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బార్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించబడనున్నది.ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ ఉత్పత్తిని నేరుగా విక్రయించుకునే అద్భుత అవకాశాన్ని పొందగలుగుతారు. కావున, ఈ సదవకాశాన్ని ప్రతి రైతు సోదరుడు సద్వినియోగం చేసుకోవాలనీ నియోజకవర్గ తెలుగు రైతు సంఘం నాయకులు,రూరల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంబటి సాంబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు సోదరులు, ముఖ్య నాయకులు, అందరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

## పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించిన అర్బన్ ఎస్ఐ హాజరత్తయ్య



**చిలకలూరిపేటజూన్ 19 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్ద అర్బన్ ఎస్ఐ హజరత్తయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హజరత్తయ్య మాట్లాడుతూ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు, అర్బన్ సీఐ రమేష్ సూచనల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.తనిఖీలలో భాగంగా వాహనదారుల పత్రాలను తనిఖీ చేయడంతో పాటు, నిబంధనలు పాటించని వాహనాలకు అపరాధ రుసుము (ఫైన్) విధించారు.ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం ఈ తనిఖీ ప్రధాన ఉద్దేశ్యమని ఎస్ఐ హజరత్తయ్య పేర్కొన్నారు.

## పాలుట్లలో మౌలిక సమస్యలపై దృష్టి



**యర్రగొండపాలెం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల, గుట్టలచేను గ్రామాల్లో 'దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు డిటిడబ్లూఓ లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గిరిజనులందరికి మౌళిక సదుపాయాలైన పక్కా ఇల్లు, విద్యుత్, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు, విద్య, హాస్టల్ వసతి గృహాలు, టెలికాం సర్వీసులు, సాంకేతిక అభివృద్ధి, నైపుణ్య వికాసం మొదలగు 17 మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 రకాల కార్యాచరణలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వాటిపై చెంచు మరియు సుగాలి గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం తదితర పత్రాలు లేనివారిని గుర్తించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మరలా వారం రోజుల్లో తిరిగి సమావేశం ఏర్పాటు చేసి అర్హతలను తెలియజేస్తామని వివరించారు. అనంతరం పాలుట్ల నందు గల ఆశ్రమ పాఠశాలను సందర్శించి పిల్లలను, సిబ్బందితో మాట్లాడారు. బోధనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏటిడబ్లూఓ వెంకటేశ్వర్లు, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె. నాగేశ్వరరావు, గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య, సర్పంచ్ కరంతోటి హనుమి బాయి, విటిడిఏ ప్రెసిడెంట్ నిమ్మల ఈదన్న, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు, పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, ఐటీడీఏ అధికారులు , మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సికిల్ సెల్ పై మహిళలకు అవగాహన




**యర్రగొండపాలెం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని నెరవేర్చే దిశగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం యర్రగొండపాలెం 2 శాఖ చేపట్టిన ఓ వినూత్న కార్యక్రమం ప్రజల ప్రశంసలు పొందింది. యర్రగొండ పాలెం పట్టణంలోని చైతన్యనగర్ ప్రాంతంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కల్పించడమే లక్ష్యంగా అనేక ఆరోగ్య కార్యకలాపాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేణుక మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని వివరించారు. ఇది ప్రధానంగా గిరిజన వర్గాలలో ఎక్కువగా వ్యాపిస్తుందని తెలిపారు.తల్లిదండ్రుల రక్తకణాల్లో ఈ లక్షణాలు ఉన్నపక్షంలో పిల్లలకు వచ్చే అవకాశం అధికమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించుకోవచ్చని చెప్పారు. ఆతరువాత అవసరమైన చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఆమె సూచించారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలకు సికిల్ సెల్ రక్తపరీక్షలు నిర్వహించారు. దాదాపు 50 మందికి ఉచితంగా పరీక్షలు చేయడం ద్వారా రోగ నిర్ధారణకు తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమం పట్ల స్థానికులు విశేషంగా స్పందించారు.ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం గ్రామ సర్పంచ్ రామావత్ అరుణా బాయి,హెచ్ వి కోరికమ్మ, ఏఎన్ఎం స్వర్ణలత, ఆశా కార్యకర్తలు రమణ, జయలక్ష్మి, జయ, లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు విజయలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులుగా
## జమ్మోజు వెంకటేశ్వర చారి



**యర్రగొండపాలెం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా జమ్మోజు వెంకటేశ్వర చారి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జమ్మోజు వెంకటేశ్వర చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్ని అర్హులైన అందరికీ అందుతున్నాయని తెలిపారు. అదేవిధంగా బీసీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తల్లికి వందనం పథకం నిధులు పిల్లల అందరికీ 13000 అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపినారు.అలాగే మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులను కూడా ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా గుంటూరు వెంకటాచారి ముత్తలూరి సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా లింగాల సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శిగా బుద్ధోజు బాలయోగి, సహాయ కార్యదర్శిగా గజ్జలకొండ అంజి, కోశాధికారిగా శిఖరం కృష్ణ, సభ్యులు గుంటూరు సత్యం రామగిరి, మంత్రి ఆర్లగడ్డ వీర సుందరా చారి, రామగిరి నారాయణ, జమ్మోజు బ్రహ్మయ్య, గుంటూరు శివ, బుద్ధోజు అంజి, ముత్తలూరి పవన్ కళ్యాణ్, మునగంటి బద్రి, ముండ్లమూరి కేశవ, బుద్ధుజు నరేష్ లు కమిటీ సభ్యులుగా ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షుడిగా నన్ను నియమించిన విశ్వబ్రాహ్మణ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం ను విజయవంతం చేయాలి ప్రభుత్వ విప్ శ్రీ దాట్ల సుబ్బరాజు



**కాట్రేనికోన జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** యోగ ఆవశ్యకత తెలియజేసేందుకు ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు జూన్ 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరగబోయే యోగాంధ్ర కార్యక్రమంలో మనం అందరం భాగస్వాములు అవుదాం, జూన్ 21వ తారీఖున విశాఖపట్నంలో గౌరవ ప్రధాని శ్రీ మోడీ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగబోయే అతిపెద్ద యోగ దినోత్సవ వేడుకల్లో మీరంతా నాతో కలిసి పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాను. గిన్నిస్ రికార్డు నెలకొల్పడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నాం. మన రాష్ట్రం గర్వపడేలా మనవంతు పాత్ర పోషిద్దాం. రేపు విశాఖపట్నంలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో మన ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఈ కార్యక్రమాని విజయవంతం చేయ ప్రార్థన.

అఖండ భూమి

శుక్రవారం 20-06-2025

# ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**బెల్లంపల్లి ఆటో యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రాం కుమార్**





**బెల్లంపల్లి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ ప్రైవేట్ స్కూల్ ఆటోలో బుధవారం స్కూల్ పిల్లలను తీసుకువస్తుండగా ప్రమాదావశత్తు ఆటోలో నుండి పంది అడ్డం రావడం వల్ల ఆటో అదుపుతప్పి ఆటోల నుండి మొదటి తరగతి బాలుడు కిందపడి అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే.విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ గురువారం ఉదయం స్కూల్ ట్రిప్పులు నడుపుతున్న ఆటోలకు బంధు పిలుపునిచ్చి ఒక నిమిషం పాటు మౌన%శీ% పాటించి అనంతరం ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. స్కూల్ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా పోలీస్ డిపార్ట్మెంట్ ఆర్టిఏ, గైడ్లైన్స్ ప్రకారం పిల్లలను తీసుకెళ్తూ, వచ్చే డబ్బులు సరిపోకపోతే వారి పేరెంట్స్ తో మాట్లాడి చార్జిలు పెంచుకొని పిల్లలను వారి ఇంటి నుండి స్కూలుకు తీసుకెళ్లి మళ్ళీ వారి ఇంటి వద్ద సురక్షితంగ దించే వరకు పూర్తి బాధ్యత తీసుకొని ఆటో నడపాలని,ఆటో డ్రైవింగ్ లైసెన్స్,ఆటో ఇన్సూరెన్స్,ఆర్సి పేపర్స్, పొల్యూషన్,ఖాకీ యూనిఫామ్ తప్పనిసరిగా ఉండాలని యూనియన్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. పైన తెలిపిన నిబంధనలు పాటించకుండా స్కూల్ పిల్లలు అధిక సంఖ్యలో తీసుకువెళ్లిన వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారి ఆటో ఆపివేసి వారికి ఆటో యూనియన్ లో సభ్యత్వం లేకుండా రద్దు చేస్తామని తెలియజేయడం జరిగింది.ఆటో యూనియన్ కు సంబంధం లేకుండా ఆటో యూనియన్ కు తెలియని వ్యక్తులు స్కూల్ పిల్లలను తీసుకు వెళ్ళేటప్పుడు ట్రిప్పులు నడిపిన వారిపై చర్యలు తప్పవు అన్నారు.స్కూల్ సెంటర్ల వద్ద ఆటో యూనియన్ నుండి నలుగురు వ్యక్తులను స్కూల్ ఇన్చార్యులుగా నియమిస్తున్నాం అన్నారు.వారిని సంప్రదించి ఆటో యూనియన్ వద్దకు వస్తే అన్ని పేపర్స్ లైసెన్స్ ఉంటేనే వారు స్కూల్ ట్రిప్ కొట్టడానికి అనుమతులు ఇస్తామన్నారు.ఆటో యూనియన్ ద్వారా ఐడెంటి కార్డు కూడా స్కూల్ ట్రిప్పులు కొట్టుటకు ఇస్తాం అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా వారికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.బెల్లంపల్లిలోని సుభాష్ నగర్ ఏరియాలో రోడ్డుపై పందులు చాలా తిరగడం జరుగుతుంది ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి పందులకు సంబంధించిన వారిని పిలిపించి ఊరు బయటకు పంపించే విదంగా చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఆటో యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రాం కుమార్ విజ్ఞప్తి చేసారు...

## జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ

# యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి







**అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాలి**

**ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు..ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు..ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..రేపు (శుక్రవారం) సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు,ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని, వారిని ఒక క్లస్టర్ పాయింట్ లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్ లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో పాల్గొనే పబ్లిక్ అంతా కవర్ అయ్యేలా ఫోటోలు, వీడియో లు తప్పనిసరిగా తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు..ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు..ప్రజలకు కూడా కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.. ఆయా మున్సిపాలిటీ లు, మండలాల్లో వేదికల ఏర్పాటు, ట్రైనర్లు, ఎంతమంది రిజిస్టర్ అయ్యారు, అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్లో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనండి

**21వ తేదీ టేక్కె మార్కెట్ యార్డులో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు**


**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



నంద్యాల అర్బన్ జూన్ 19 (అఖండ భూమి న్యూస్): ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో పండుగ వాతావరణంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 6-45 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన దాదాపు 8 లక్షల మంది పౌరులు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలోని విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా యోగంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నెల 21వ తేదీన నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో దాదాపు 5,000 మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ముందంజలో ఉంచేలా చూడాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు భాగస్వామ్యం కావడం ద్వారా మన రాష్ట్రానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేసి ఒత్తిడిని తగ్గించుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. జీవితంలో యోగాని భాగం చేసుకోవాలని, నిత్యం యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి






**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల టౌన్ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు. యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా,,నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా,రాగరమ కల్చరర్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతం, మూషికవాహన, శివతాండవం, శివస్తుతి, భో శంభో, శంభోశంకర, గంగాధం శంకరా తదితర గీతాలకు మంజులు, శివాని, ఇందుశ్రీ, సహస్ర, వేదాం సంజన తదితరులు నృత్య ప్రదర్శనను చేయడం జరుగుతోంది.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ సత్యరకారాదన కార్యక్రమాలు: నిర్వహించబడుతున్నాయి.

## దివ్యాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగులు మరియు వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు (%Aids & Appliances%), సాయపరికరాలు (%Assistive Devices%) ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన %ADIP% పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ALIMCO%) సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని %ూూ×వీజూ% ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమానికి పగడ్బందీ ఏర్పాట్లు చేయండి

**పెండింగ్ ఉన్న యోగా వేదికలు నమోదు కావాలి**

**క్లీన్ మైండ్-క్లీన్ బాడీ స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్రలో కూడా భాగస్వామ్యం కావాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**





**నంద్యాల రూరల్ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లతో యోగాంధ్ర సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ ఉన్న యోగా వేదికలను సాయంత్రం నాటికి పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. విశాఖపట్నంలో ఏ తరహాలో యోగా ప్రక్రియలు నిర్వహిస్తారో అదే తరహాలో జిల్లా, యోగ వేదికల వద్ద యోగా ప్రక్రియలు నిర్వహించేలా లింక్ ఇవ్వడం జరుగుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దిష్ట యోగ ప్రదేశాలకు ఉ.6:15 గం.లకు ప్రజలు వచ్చేలా చూడాలన్నారు. యోగ సాధన జరిగే చోట తప్పనిసరిగా యోగ సాధన చేసే వారి ఫొటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా వారిని ఆహ్వానించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలో కూడా విద్యార్థులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం కూడా 21వ తేదీ శనివారం నాడు క్లీన్ మైండ్ క్లీన్ బాడీ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ ప్రదేశంలో అయితే యోగ కార్యక్రమాలు చేయడానికి ఏర్పాట్లు చేశారో అదే ప్రదేశంలో పరిశుభ్రం చేసి సదరు ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రోడ్డుప్రమాదంలో డీఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి %-% కలెక్టర్ సంతాపం



**నంద్యాల ప్రతినిధి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.

# దివ్యాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల కలెక్టరేట్ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగులు మరియు వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు (Aids & Appliances%), సాయపరికరాలు (Assistive Devices) ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ADIP పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ALIMCO) సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని %ూూ×వీజూ% ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చీ..ఉలవలు తింటారా అనుకోవద్దు..
# రేసు గుర్రంలా ఉరికే ఆరోగ్యం కోసం..



జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. ఉలవలు..మంచి బలవర్ధకమైన ఆహారం. మన శరీరానికి శక్తిని అందించడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లో ఫైబర్ పుష్కలగా ఉంటుంది. ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను తినటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో దోహదపడుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంచుతుంది. మూత్ర సంబంధిత సమస్యలు నివారించడంలో ఉలవలు సహాయపడతాయి. దీనికోసం ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట తగ్గుతుంది. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా పాటించండి. జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. కిడ్నీ సమస్యల నుంచి ఉపశమనం కల్పించడంలో ఉలవలు దోహదపడతాయి. వీటిలోని పోషకాలు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా రక్షిస్తాయి. అంతేకాదు హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉలవలు రక్షిస్తాయి. పిల్లల ఎదుగుదలకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయి. వారికి బలాన్ని ఇస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. చర్మ సమస్యల నివారణలో, కీళ్ళ నొప్పుల నివారణలో బాగా పని చేస్తాయి.

## చియా సీడ్స్, నల్ల ఎండు ద్రాక్ష కలిపి
# నానపెట్టి తీసుకుంటే ఇన్ని లాభాలా..?



చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాల నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల శరీరానికి లోపలి నుంచి పోషణ, శక్తి లభిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, చియా విత్తనాలలో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య తొలగిపోతుంది. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇవి నానబెట్టిన నీరు మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తొలగిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఎండుద్రాక్ష, చియా విత్తనాలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయి. వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ సహజ చక్కెర, ప్రోటీన్ కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. ఉదయాన్నే వీటి నీటిని తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉండవచ్చు. చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది.

# గోవర్ధనగిరి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను యధాతతంగా కొనసాగించాలి...





**వెల్దుర్తి / కర్నూలు రూరల్ జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గోవర్ధనగిరి గ్రామం ఎస్సీ కాలనీ లో ఎంపీపీ స్కూల్ ను, అందులోని విద్యార్థులను యధవిధంగా కొనసాగించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ డిమాండ్ చేసారు.కర్నూలు జిల్లా కలెక్టరేట్లోని డిఇఓ శామ్యూల్ పాల్ గారికి గోవర్ధనగిరి గ్రామ దళిత కుటుంబాలతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామం నందు ఎస్సీ కాలనీలో వున్నా ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలోని మూడు,నాలుగు,ఐదు తరగతి విద్యార్థులను ఇతర పాఠశాలలో కలిపే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని, అలాగే ఎస్సీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలోని మూడు నాలుగు ఐదు తరగతికి చెందిన విద్యార్థులును వేరే ఇతర పాఠశాలకు బదిలీ చేస్తే ప్రస్తుతం ఆ పాఠశాలలో ఒకటి రెండు తరగతుల విద్యార్థులు మాత్రమే ఉంటారని వారి సంఖ్య 20 మంది మాత్రమే ఉన్నారు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య తగ్గితే ఎస్సీ కాలనీలో పాఠశాల తీసివేస్తారేమో అన్న, భయం గ్రామానికి చెందిన దళితుల్లో ఆందోళన ఉందని,ఈ ప్రక్రియ కొనసాగించడంపై గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రుల గాను ఎస్ఎంసి కమిటీ గాను తెలియపరచకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై సరైన విధానం కాదని ,అదేవిధంగా ఎస్సీ కాలనీలోని దళిత విద్యార్థులు ప్రస్తుతం బదిలీ చేసిన పాఠశాలకు గ్రామంలో కొన్ని సామాజిక సమస్యలతో పాటు మరికొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని అధికారులు పరిష్కరించ కుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతాయని,గతంలో ఉన్న మాదిరిగానే పాఠశాలను యధావిదంగా కొనసాగించాలని, శామ్యూల్ పాల్ గారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టైలర్ రాముడు, మరియు గోవర్ధనగిరి ఎస్ఎంసి చైర్మన్ మద్దిలేటి, నాయకులు చిన్నఅయ్యన్న, రంగడు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి కి సన్మానం...



**వెల్దుర్తి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి రహమత్ భాష కు గ్రామ సర్పంచ్ గోరంట్ల వెంకటేశ్వరమ్మ పంచాయతీ సిబ్బంది గురువారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లగుమ్మి పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2 పంచాయతీ సెక్రెటరీగా ప్రమోషన్ మీద కడప జిల్లా ఖాజీపేట మండలం పుల్లూరు గ్రామపంచాయతీ సెక్రటరీగా వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీ రహమాత్ భాషా ని పుల్లగుమ్మి గ్రామ టిడిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ గోరంట్ల వెంకటేశ్వరమ్మ వెంకటేశ్వర్లు మరియు సచివాల సిబ్బంది అందరూ ఘనంగా సన్మానించడం జరిగింది

# సంతానం లేమి సమస్యకు చెక్ పెట్టే దివ్య ఔషధం..! పతంజలి ఔషధ ప్రయోజనాలు




నేటి తరంలో పెరుగుతున్న వంధ్యత్వ సమస్యకు పతంజలి ఆయుర్వేదం సహజమైన పరిష్కారాలను అందిస్తోంది. అశ్వగంధ, శతావరి వంటి ఔషధాలు, దివ్య పుష్పాంజలి క్వాత్, దివ్య చంద్రప్రభ వతి వంటి మందులు పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచుతాయి. యోగా, ప్రాణాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వ నివారణలో కీలకపాత్ర పోషిస్తాయి. నేటి కాలంలో వేగంగా మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, శరీరంలో హార్మోన్ల మార్పుల కారణంగా చాలా మంది దంపతులు ఇన్‌ఫర్టిలిటీ సమస్యను ఎదుర్కొంటున్నారు. దీని చికిత్స వైద్య శాస్త్రంలో అందుబాటులో ఉంది. పతంజలి ఆయుర్వేదం ఈ దిశలో అనేక ప్రభావవంతమైన మందులు, నివారణలను కూడా సూచించింది, ఇది ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఈ సమస్యను మూలం నుండి నిర్మూలించడంలో సహాయపడుతుంది. పతంజలి పరిశోధనా సంస్థ హరిద్వార్ వంధ్యత్వ చికిత్సపై కూడా పరిశోధన చేసింది. దీనిలో కొన్ని మందులు ప్రయోజనకరంగా ఉన్నాయని వివరించబడింది. మందుల గురించి తెలుసుకునే ముందు ఇన్‌ఫర్టిలిటీకి కారణం ఏమిటో తెలుసుకుందాం.. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు. హార్మోన్ల అసమతుల్యత ఒక ప్రధాన సమస్య. స్త్రీలలో క్రమరహిత పీరియడ్స్ లేదా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా ఇన్‌ఫర్టిలిటీ సమస్య పెరుగుతుంది. పురుషులు, స్త్రీలలో శుక్రకణాల సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. అధిక ఒత్తిడి, నిరాశ కూడా దీనికి కారణం కావచ్చు. ఊబకాయం లేదా చాలా తక్కువ బరువు ఉండటం కూడా దీనికి కారణం కావచ్చు. థైరాయిడ్ లేదా డయాబెటిస్ వంటి వ్యాధులు, ధూమపానం వంటి వ్యసనం, మద్యం సేవించడం, వయస్సు పెరగడం కూడా దీనికి కారణం కావచ్చు.

**పతంజలి ఔషధాల ప్రయోజనాలు :** పతంజలి పరిశోధనలో అశ్వగంధ పొడి వంధ్యత్వానికి చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుందని తేలింది. అశ్వగంధ పురుషులలో శుక్రకణాల నాణ్యత, సంఖ్యను పెంచడంలో సహాయపడుతుంది. ఇది మహిళలకు అండోత్సర్గమును కూడా నియంత్రిస్తుంది.

**శతావరి పొడి :** ఆస్పరాగస్ మహిళలకు ఒక వరంలా పరిగణించబడుతుంది. ఇది గర్భధారణ అవకాశాలను పెంచుతుంది, గర్భాశయాన్ని బలపరుస్తుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతను కూడా నియంత్రిస్తుంది.

**దివ్య పుష్పాంజలి క్వాత్ :** ఈ ప్రత్యేక రకం కషాయం మహిళల్లో సంతానోత్పత్తిని పెంచడంలో, రుతుక్రమ సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది.

**దివ్య చంద్రప్రభ వతి :** ఈ ఔషధం పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడం ద్వారా శారీరక బలహీనతను తొలగిస్తుంది.

**దివ్య యౌవ్నామృత వతి :** ఇది ముఖ్యంగా శుక్రకణం లేకపోవడం, బలహీనత వంటి పురుషుల వంధ్యత్వానికి సంబంధించిన సమస్యలను తొలగిస్తుంది.

**పతంజలి ప్రత్యేక చిట్కాలు :** పతంజలి కేవలం మందులపైనే కాకుండా జీవనశైలి మార్పులపై కూడా దృష్టి పెడుతుంది. వంధ్యత్వాన్ని అధిగమించడానికి క్రమం తప్పకుండా యోగా, ప్రాణాయామం చాలా ముఖ్యమైనవని స్వామి రామ్‌దేవ్ స్వయంగా చెప్పారు. ముఖ్యంగా కపాల్‌భతి, అనులోమ-విలోమ, భస్త్రిక వంటి ప్రాణాయామాలు సంతానోత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. దీనితో పాటు ఆకుపచ్చ కూరగాయలు, కాలానుగుణ పండ్లు, డ్రై ఫ్రూట్స్, నెయ్యి, పాలు తీసుకోవాలి. వేయించిన ఆహారాలు, జంక్ ఫుడ్, ఎక్కువ కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉంటే మంచిది. ఎక్కువ నీరు తాగాలి :

# వెల్దుర్తిలో నంబర్ 2 బిసి బాలికల వసతిగృహం ఏర్పాటు చేయండి. విద్యార్థుల తల్లిదండ్రులు


















**వెల్దుర్తి జూన్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణమునందు నంబర్ 2 బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసున లక్ష్మికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ మా వెల్దుర్తి పట్టణం నందు బీసీ విద్యార్థులకు మరింత సౌకర్యం కల్పించి విద్యార్థినీలకు నంబర్ 2 హాస్టల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.

**2. బీసీ విద్యార్థినిల హాస్టల్ వసతులను పర్యవేక్షించిన బీసీ వెల్ఫేర్ అధికారిని..**

వెల్దుర్తి మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీ నందు బీసీ హాస్టల్ ను బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన లక్ష్మి గురువారం హాస్టల్ వసతులను పర్యవేక్షించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ శైలజతో మాట్లాడారు. బీసీ హాస్టల్ నందు 475 మంది విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. 2025 సంవత్సరం విద్యార్థినిలు 7 వ తరగతి నుండి పదవ తరగతికి వెళ్లే విద్యార్థినిలు 475 మంది ఉన్నారని తెలిపారు. 2025 విద్యా సంవత్సరానికి గాను విద్యను అభ్యసించేందుకు బీసీ హాస్టల్ కు 380 అప్లికేషన్లు హాస్టల్లో చేరేందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వెల్దుర్తి బీసీ హాస్టల్ కు బేతంచర్ల, క్రిష్ణగిరి, కల్లూరు, కోడుమూరు నందికొట్కూరు, ఆదోని, ఆస్పరి, పత్తికొండ, ఉలిందకొండ, తదితర మండలాల నుండి వెల్దుర్తి బీసీ హాస్టల్ కు వస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినిలకు అకామిడేషన్ కొరకు సిఐ ఆఫీస్ ప్రక్కన ఉన్న హెల్త్ సెంటర్లను బీసీ విద్యార్థినిల కోసం కాంపౌండ్ వాల్ నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని చర్చించారు. అదేవిధంగా బాలికల పాఠశాల నందు ఉన్న గదులను అకామిడేషన్ కొరకు పాఠశాల ప్రిన్సిపల్ బీసీ హాస్టల్ విద్యార్థి నీళ్ల కోసం రెండు నెలల పాటు ఇస్తున్నట్లు తెలిపారు.

**3. వెల్దుర్తి మండలానికి ఎస్సీ బాలికల హాస్టల్ కావాలి...**

వెల్దుర్తి మండలం నందు బీసీ హాస్టల్ లో ఎస్సీ బాలికలు చేరేందుకు టెన్ పర్సెంట్ మాత్రమే ఉన్నందువలన ఎస్సీ బాలికలకు వసతి గృహం కావాలని ఎస్సీ బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాల అందు విద్యను అభ్యసించేందుకు జిల్లాలోని పలు మండలాల విద్యార్థినీలు ఆసక్తి చూపుతున్నారు.

**4. బీసీ బాలికల వసతి గృహానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము.. టిడిపి మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్..**

వెల్దుర్తిలో నంబర్ 2 బిసి వసతి గృహం ఏర్పాటు చేసేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు చలువతో బీసీ వెల్ఫేర్ అధికారుల సహకారంతో విద్యార్థినీలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ అధికారులకు విన్నవించారు. ప్రభుత్వ బాలికల హైస్కూల్ కు, బీసీ బాలికల వసతి గృహానికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అధికారులకు తెలిపారు. వెల్దుర్తి మండలంలో మరో బిసి వసతి గృహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులను కోరారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సహకారం మేరకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ పర్యవేక్షణలో భాగంగా వెల్దుర్తి బీసీ హాస్టల్ వార్డెన్ శైలజ, టిడిపి నాయకులు నాయికంటి హరి, ప్రభుత్వ బాలికల హై స్కూల్ చైర్మన్ దాది పోగు రాజేష్ , జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ చైర్మన్ నాగ సురేంద్ర, తదితరులు ఉన్నారు.

# అలసత్వం వద్దు.. నిద్ర తగ్గితే వచ్చే 5 ప్రమాదకర సమస్యలు ఇవే



నిద్ర అనేది మనిషి ఆరోగ్యం, శ్రేయస్సులో అత్యంత ముఖ్యమైన భాగం. అవసరమైన గంటలు నిద్ర లేకపోవడం, మంచి నాణ్యత గల నిద్ర దొరకకపోవడం వల్ల ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రభావం పడుతుంది. ప్రతిరోజూ కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలామంది తమ నిద్ర సమయాన్ని ఇతర పనుల కోసం కేటాయించి విశ్రాంతి తీసుకోవడం లేదు ఇలా చేయడం వల్ల కేవలం నిద్ర ఆరోగ్యంపైనే కాదు, మొత్తం శరీరం, శ్రేయస్సుపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. బరువు పెరగడం నుంచి క్యాన్సర్, మధుమేహం, డిప్రెషన్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగడం వరకు, ఈ జాబితా అంతులేనిది. అందుకే, చక్కగా నిద్రపోవడం అత్యవసరం. మీరు నిద్ర గంటలను తగ్గించుకుంటే మీ శరీరానికి ఏమి జరుగుతుందో తెలుసుకోండి..

**1. బరువు పెరుగుట:** మీరు నిద్ర లేకపోతే, అది ఆకలిని నియంత్రించే హార్మోన్లైన 'ఘ్రెలిన్', 'ల్యాప్టిన్' సమతుల్యతను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల మీకు అధిక కేలరీలు, చక్కెర పదార్థాలపై కోరిక పెరిగి, ఎక్కువగా తినేలా చేస్తుంది. ఇది తక్కువ శక్తి, తక్కువ శారీరక శ్రమతో కలిసి బరువు పెరగడానికి దారితీస్తుంది.

**2. టైప్ 2 మధుమేహం ప్రమాదం:** మీరు నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు, ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకునే మీ శరీర సామర్థ్యం దెబ్బతింటుంది. దీనివల్ల 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' ఏర్పడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది, కాలక్రమేణా టైప్ 2 మధుమేహానికి దారితీస్తుంది.

**3. గుండె జబ్బుల ప్రమాదం:** నిద్రలేమి గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది అధిక రక్తపోటుకు దారితీస్తుంది, 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది మరియు మంటను కలిగిస్తుంది. ఈ కారకాలన్నీ కలిసి గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి.

**4. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ**: నిద్రలో మీ శరీరం 'సైటోకైన్‌లను' విడుదల చేస్తుంది, ఇవి అంటువ్యాధులు మరియు మంటలతో పోరాడటానికి సహాయపడతాయి. అయితే, మీకు అవసరమైన నిద్ర లేకపోతే, సైటోకైన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. **5. క్యాన్సర్ ప్రమాదం:** తక్కువ నిద్ర దెబ్బతినడాన్ని సరిచేసే మరియు కణాల పెరుగుదలను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు, ఇది 'మెలటోనిన్' ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది, ఇది రొమ్ము, ప్రోస్టేట్ మరియు కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల అభివృద్ధికి దారితీస్తుంది

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559